# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98

గోల్కొండ TV

బుధవారం

హైదరాబాద్ 07.01.2026

పేజీలు : 8+4

సంపుటి: 28,సంచిక: 181

Published from Hyderabad http://epaper.metroevenings.com Metro Evenings Telugu Daily

బుధవారం 07-01-2026 శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,పుష్య మాసం,దక్షిణాయణం-హేమంత రుతువు,శుక్లపక్షం,త్రయోదశి,రోహిణి,వర్జ్యం,ప.3-06 మొ 4-36


## సమ్మక్క జాతరకు రండి



పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, కౌన్సిల్ వైస్ ఛైర్మన్ బండ ప్రకాశ్‌లకు మేడారం మహా జాతర ఆహ్వాన పత్రికను అందజేసిన మంత్రి సీతక్క

# కాలుష్య రహిత నగరం

## -హిల్ట్ పాలసీపై మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ (మెట్రో న్యూస్):భవిష్యత్తు తరాల బాగోగుల కోసం... ఈ నేల మనుగడ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఇది మన పిల్లల కోసం... రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఒక ఆరోగ్య కరమైన పునాది అని స్పష్టం చేశారు. శాసన సభలో మంగళవారం హిల్ట్ పాలసీపై జరిగిన చర్చను ప్రారంభించిన సందర్భంలో మంత్రి మాట్లాడుతూ, ఈ పాలసీ విషయంలో తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా వ్యవహ రిస్తోంది. దీనికింద కన్వర్ట్ చేసే భూములు ప్రభు త్వానికి చెందినవి కావు. ఆ భూములు పరిశ్రమల యజమానులవే. ఆ ల్యాండ్స్ పై హోల్ అండ్ సోల్ రైట్స్ వారివే. ఈ విషయంలో కావాలనే పనిగట్టుకుని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు దుష్ప్ర చారం చేస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చడమే ఈ పాలసీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇప్పటికీ మనం మేల్కోకపోతే ఏదో ఒక రోజు 'హైదరాబాద్' కూడా ఢిల్లీలా మారడం ఖాయమన్నారు. ఈ భూమి మీద పుట్టిన ప్రతి జీవికి ప్రాథమిక హక్కులైన గాలిని, నీటిని, ఆహారాన్ని కూడా స్వచ్ఛంగా అందించలేని ఒక అసమర్థ నాగరికతలో ఉన్నామనే చేదు నిజాన్ని మాత్రం మనం గుర్తించడం లేదని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. చరిత్రలోకి వెళ్తే... మన పూర్వీకులు మనకు పచ్చని పొలాలు, స్వచ్ఛమైన నదులు, పీల్చడానికి స్వచ్ఛమైన గాలిని ఇచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక స్వచ్ఛమైన వాతావరణాన్ని మనకు వారసత్వంగా అందించారు. మరి... అదే స్వచ్ఛతను బాధ్యతగా మన పిల్లలకు, రేపటి తరానికి మనం అందిస్తున్నామా... లేదా..? అని ఈ సభలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరముందని మంత్రి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు పరిశ్రమలు శివార్లలో ఉండేవి. క్రమంగా నివాస ప్రాంతాలు ఏర్పడి, పరిశ్రమలు నివాసాల మధ్యలోకి వచ్చేశాయి. దీనివల్ల ఏదైనా ప్రమాదాలు జరిగితే... భారీగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగుతోంది. దానికి భోపాల్ గ్యాస్ లీకేజీ ఘటన, విశాఖపట్నం ఎల్జీ పాలిమర్స్ ఘటనలే నిదర్శనం.

## జిల్లాలు, మండలాలను సరిదిద్దుతాం..

### అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ (మెట్రో న్యూస్):రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్ తదితరులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకొని జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, దీనివలన ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. అదే విధంగా తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్టసంఖ్యను ఊహించుకొని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేశారని మంత్రి అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో మంత్రి వర్గం చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామని తెలిపారు. దీనికోసం ప్రత్యేకంగా నివేదిక తెప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆస్పత్రిలో సోనియా గాంధీ



కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ మరోసారిఅస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన దగ్గు కారణంగాఆమెను ఢిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతంఆమె సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్సపొందుతున్నారు. గత కొంతకాలంగా సోనియా శ్వాసకోశసంబంధిత సమస్యలతో బాధపడుతున్న విషయంతెలిసిందే. ఆమె త్వరగా కోలుకోవాలని పార్టీ శ్రేణులుఆకాంక్షిస్తున్నాయి.

## 31 నుంచి బడ్జెట్



ఈ నెల 31 నుంచిప్రారంభం కానున్నాయి. తొలిరోజు రాష్ట్రపతి ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీసంప్రదాయం ప్రకారం అదే రోజున బడ్జెట్‌ప్రవేశపెట్టనున్నారు. 1999లో యశ్వంత్ సిన్హా కూడా సరిగ్గాఇలాగే ఆదివారం నాడే బడ్జెట్ ప్రవేశపెట్టారు.

## చైనా మాంజా వాడితే క్రిమినల్ కేసు: సీపీసజ్జనార్



సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే చట్టపరంగా కఠినంగా ఉంటామని హైదరాబాద్‌పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. వాహనదారులకు, పక్షుల కు ముప్పుగా మారిన ఈ చైనామాంజాను విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదుఈచేస్తామన్నారు. ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనారహస్యంగా విక్రయించినా, నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.

## నగరంలో ఎకోపార్క్..!



ప్రజలకు ప్రశాంతతను అందించే అద్భుతమైన ఎకోపార్క్ అందుబాటులోకి రానుంది. హిమాయత్సాగర్‌సమీపంలో కొత్వాల్ గూడ ఎకో పార్క్ సిద్ధమవుతోంది. వాకింగ్ ట్రాక్,పక్షుల సందర్శనకు అనువైన ప్రాంతాలుప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయి. నగర కాలుష్యానికి దూరంగా స్వచ్ఛమైన గాలి,సహజ సౌందర్యంతోసేదతీరేందుకు ఈ పార్క్ ఓ మంచి ఎంపికగా మారనుంది.

## సంక్రాంతికి 5 వేలకు పైగా ప్రత్యేక బస్సులు!

సంక్రాంతి పండుగకు హైదరాబాద్ నుంచి తెలంగాణ,ఏపీలోని పలు జిల్లాలకు 5 వేలకు పైగా ప్రత్యేక బస్సులునడిపేందుకు ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. తెలంగాణలోని జిల్లాలకు 2,500కు పైగా, ఆంధ్రప్రదేశ్కు 3వేల వరకు ప్రత్యేక బస్సులు నడిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 9 నుంచి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకిఅనుగుణంగా ఈ ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు.

## మంత్రి కంటే పీసీసీ గొప్పది

### కాంగ్రెస్ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్



హైదరాబాద్ (మెట్రో న్యూస్):తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు అసెంబ్లీ లాబీల్లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు.... మంత్రి పదవి కన్నా పీసీసీ పీఠమే గొప్పదని భాష్యం చెప్పారు. మంత్రి అయితే కేవలం ఆ ఒక్క శాఖకే పరిమితం కావలసి ఉంటుందన్నారు. పీసీసీ చీఫ్‌గా తాను ప్రస్తుతం నంబర్ టూ పొజిషన్లో ఉన్నట్టు వెల్లడించారు. అయినా తాను మొదటి నుంచి మంత్రి పదవిపై ఆసక్తి చూపలేదన్నారు. ఎమ్మెల్యే రామచంద్రు నాయక్‌తో కలిసి వెళ్తుండగా... ఇద్దరు కాబోయే మంత్రులు కలిసి వస్తున్నారా అని మీడియా ప్రతినిధులు పలకరించగా... పీసీసీ చీఫ్ ఇలా స్పందించారు. వాతావరణం చలిగా ఉందన్న విషయం ప్రస్తావనకు రాగా... ఢిల్లీలో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. తాను అక్కడికి వెళ్తే... గొంతు పూడుకుపోతోందని... మాట్లాడటానికి వేడినీళ్లతో పుక్కిలించాల్సిన పరిస్థితి ఉందన్నారు. వాతావరణ కాలుష్యంతో ఢిల్లీ వాసులు అవస్థ పడుతున్నారని తెలిపారు. ఇక ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ మళ్లీ ఆసుపత్రిలో చేరడం గురించి మాట్లాడుతూ, తాను ఫోను చేసి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నట్టు చెప్పారు.

## సమగ్ర అభివృద్ధి కోసమే క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ

### -డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్ (మెట్రో న్యూస్): తెలంగాణ రైజింగ్ 2047 అనేది ఒక సాధారణ ప్రభుత్వ నివేదిక కాదని, ఇది మన పిల్లల భవిష్యత్తుకు ఒక దిశా నిర్దేశం చేసే విజన్ డాక్యుమెంటు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం శాసనసభలో తెలంగాణ రైజింగ్ అంశంపై చర్చలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మాట్లాడు తూ, మనం ఏమీ చేయకపోయినా... 2047 నాటికి తెలంగాణ 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు. కానీ ఈ రాష్ట్రంలోని ప్రతి రైతును, ప్రతి దళితుడిని, ప్రతి గిరిజనుడిని మరియు ప్రతి మహిళను అభివృద్ధిలోకి తీసుకురావడానికి అది సరిపోదు అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవడానికి ఒక కఠినమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, అదే విజన్ డాక్యుమెంట్ అని వెల్లడించారు. దీని కోసం మనం మూలధనాన్ని నియంత్రించే రాష్ట్రం నుండి దానిని ఉత్ప్రేరకపరిచే రాష్ట్రంగా మారాలి అని తెలిపారు. క్యూర్ - ప్యూర్ - రేర్ విధానంలో నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. తాము రాష్ట్రానికి కొత్త ప్రాదేశిక భౌగోళిక శాస్త్రాన్ని పరిచయం చేస్తున్నాము అని చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీతో ఓఆర్ఆర్ లోపల, నికర-జీరో, సేవల ఆధారిత మహానగరాన్ని నిర్మిస్తాము అన్నారు. ఇక్కడ 30,000 ఎకరాల అద్భుతం అయిన భారత్ ఫ్యూచర్ సిటీ ఉంది, ఇది ఏఐ నగరం మరియు ఆరోగ్య నగరాన్ని కలిగి ఉంటుంది అన్నారు. అలాగే పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీతో ఓఆర్ఆర్ మరియు రీజినల్ రింగ్ రోడ్ మధ్య, తయారీ ఇంజిన్‌ను నిర్మిస్తాము. ఇక్కడే కర్మాగారాలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు బ్లూ-కాలర్ ఉద్యోగాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ఇక రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీతో రీజినల్ రింగ్ రోడ్ దాటి, వ్యవసాయాన్ని జీవనాధార కార్యకలాపంగా పరిగణించడం మానేస్తాము, మేము దానిని అధిక-విలువైన బయో-ఎకానమీగా పరిగణిస్తాము, ఆహార ప్రాసెసింగ్ మరియు పర్యావరణ-పర్యాటక రంగంపై దృష్టి సారిస్తాము అని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు. యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయంతో, మేము జర్మన్ డ్యూయల్-సిస్టమ్ ఆఫ్ అప్రెంటిస్‌షిప్‌ను అవలంబిస్తున్నాము అన్నారు. ఈ పత్రం యొక్క ప్రధాన ఉద్దేశం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమన్నారు.

## హిల్ట్ పాలసీ వద్దు

### - మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్ (మెట్రో న్యూస్):వివాదాస్పదమైన హిల్ట్ పాలసీ అమలు చేయవద్దని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పాలసీ పేరుతో పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ చేస్తోందని ఆరోపించారు. మంగళవారం నాడు అసెంబ్లీలో హిల్ట్ పాలసీపై జరిగిన చర్చలో పాల్గొన్న ఏలేటి... బీజేపీ వైఖరిని స్పష్టం చేశారు. అతితక్కువ ధరలకే విలువైన భూములను అమ్మడం సరికాదన్నారు. అసలు పాలసీలో ఏముందో కమిటీ ఇచ్చిన నిర్ణయాలను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించక ముందే... ఈ పాలసీ విపక్షాలకు లీక్ కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త పాలసీ విధానంతో ఏకంగా 22 పారిశ్రామిక వాడలను అన్యాక్రాంతం చేయడం సరికాదన్నారు. పారిశ్రామిక వాడల భూములలో టౌన్‌షిప్పులు, అపార్ట్‌మెంటులు కట్టుకోవచ్చని వెసులుబాటు ఇవ్వడం ఏమిటన్నారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన పారిశ్రామిక వాడల తరలింపు, అమ్మకాల జీఓలను రద్దు చేయకుండా... వాటిలోని తప్పొప్పులను సరిచేయాల్సిందన్నారు.

## ఉరి తీయాల్సి వస్తే... రాహుల్ గాంధీకే వర్తిస్తుంది

### -రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం




హైదరాబాద్ (మెట్రో న్యూస్):బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం నాడు జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన సభ ఘనంగా నిర్వహించారు. రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రిగా ఏమీ తెలియదని, ఆయనకు కేవలం మూటలు మోయడం తప్ప వేరే ఏమీ రాదని ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన రాహుల్ గాంధీని, నిరుద్యోగులను నమ్మించి వంచించినందుకు నడిబజార్లో ఉరితీయాలని ఘాటుగా విమర్శించారు. కారు గుర్తు కనిపిస్తే కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న బలమైన ఆలోచనతోనే ప్రజలు ఓటు వేసి గెలిపించుకున్నారని, భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుదామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఏ సీఎం అయినా రంగారెడ్డి బకాసురులే!-పట్నం



హైదరాబాద్ (మెట్రో న్యూస్) :ముఖ్యమంత్రి ఎవరు వచ్చినా రంగారెడ్డి జిల్లాలోని భూము లను అమ్ముతున్నారు తప్పా జిల్లా అభివృద్ధికి నిధులు అందించడం లేదని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. శాసన మండలిలో మంగళవారం మాట్లాడుతూ, నాడు ఎన్టీ రామారావు మొదలు చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కెసిఆర్, ఇలా ముఖ్యమంత్రి ఎవరైనా రంగారెడ్డి జిల్లాలోని చాలా భూములను వేలాది కోట్లకు అమ్మి సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచేందుకు సదరు నిధులను వినియోగించారని చెప్పారు. ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల కోసం, ప్రభు త్వాన్ని నిర్వహించడం కోసం రంగారెడ్డి జిల్లా భూములను అమ్మిన జిల్లాకు మాత్రం అందవలసిన స్థాయిలో నిధులు అంద లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో యూరియా కొరత లేదు

### - మంత్రి తుమ్మల



హైదరాబాద్ (మెట్రో న్యూస్ )ప్రస్తుత వ్యవసాయ కాలంలో రాష్టంలో యూరియా ఇతర ఎరువుల కొరత లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు తెలిపారు. మంగళవారం ఆయన శాసనసభలో యూరియా అంశం పై మాట్లాడారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ ను అరికట్టడానికి సంబంధించి చేపడుతున్న వివిధ చర్యలను ఆయన సభలో వెల్లడించారు. రైతులకు ఎరువుల సకాల పంపినిని చేకూర్చడానికి అవసరమైన చోట అదనపు విక్రయ కేంద్రాలు, రైతు వేదికలను వినియోగించుకోవడానికి, ఏర్పాటుకు ఉత్తర్వులను జారీ చేసినట్టు తెలిపారు. గత ఖరీఫ్ సీజన్లో యూరియా గందరగోలానికి సరఫరా జాప్యం మని ఆయన తెలిపారు.

మెట్రో

2 హైదరాబాద్, బుధవారం జనవరి 7 , 2026

# జీ రామ్ జీ చట్టం ద్వారా కనీస వేతనాలకు పూర్తిరక్షణ

## - ఎన్ఐఆర్డీపీ ఆర్ డీజీ డాక్టర్ నరేంద్ర కుమార్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** పాత ఎంజీఎన్ఆర్జీఏ చట్టాన్ని 'వీబీ- జీ రామ్ జీ' చట్టం నీరుగార్చడం లేదని మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేపట్టిన దిద్దుబాటు చర్య ఇదని ఎన్ఐఆర్డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ తెలిపారు .తప్పుడు సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగా.. 'వీబీ- జీ రామ్ జీ' చట్టంపై పీఐబీ ఆధ్వర్యంలో వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ).లో జరిగింది.. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్(గ్రామీణ) చట్టంపై హైదరాబాద్‌లోని ఐసీఏఆర్- జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థలో మంగళవారం వార్తాలాప్ మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహిం చింది. పాత్రికేయులకు అవగాహన కల్పించడం, ప్రతిపాదిత చట్టంపై వస్తున్న అసత్య సమాచారాన్ని అరికట్టడం లక్ష్యంగాఈ వర్క్‌షాప్ నిర్వహించారు.

జాతీయ గ్రామీణాభివృద్ధి- పంచాయతీ రాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) డైరెక్టర్ జనరల్, ఐఏఎస్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఎన్ఏఏఆర్ఎం తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డాక్టర్ జి. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ... 'వికసిత భారత్'గా ఎదగాలన్న దేశ ఆకాంక్షలకు అనుగుణంగా.. 2047 నాటికి ఆ లక్ష్యాన్ని చేరుకునేలా ఓ స్పష్టమైన ప్రణాళికను వీబీ- జీ రామ్ జీ చట్టం అందిస్తుందన్నారు.

"జాతీయ అభివృద్ధి ప్రాధాన్యాలతో గ్రామ పంచాయతీలను అనుసంధానించడం ద్వారా.. ఉపాధి కల్పనలోనూ, సుస్థిర - సమ్మిళిత గ్రామీణాభివృద్ధిలోనూ వీబీ- జీ రామ్ జీ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు. కనీస వేతనాలు తగ్గుతాయన్న ఆందోళనలను డాక్టర్ నరేంద్ర కుమార్ తోసిపుచ్చారు. కొత్త చట్టం కింద కనీస వేతనాలకు పూర్తి స్థాయి రక్షణ ఉంటుందని స్పష్టం చేశారు.

గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, గ్రామ స్థాయిలో ప్రాథమిక సదుపాయాలను అందించడం వీబీ- జీ రామ్ జీ చట్టం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యత గణనీయంగా మెరుగుపడుతుందన్నారు.



సంస్థాగత సంస్కరణలను ప్రస్తావిస్తూ, మూడు అంచెల్లోనూ ఉన్న పంచాయతీ రాజ్ సంస్థల అధికారిక భాగస్వామ్యం ద్వారా ఈ చట్టం వికేంద్రీకృత ప్రణాళిక, పర్యవేక్షణలను బలోపేతం చేస్తుందని డాక్టర్ జి. నరేంద్ర కుమార్ అన్నారు. పనుల్లో నాణ్యత, జవాబుదారీతనం లక్ష్యంగా ఈ చట్టం జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత మెరుగుపరుస్తుందని తెలిపారు. నిబంధనల ఆధారంగా రాష్ట్రాలకు కేటాయింపు పద్ధతిని కూడా ఈ విధానం ప్రవేశపెడుతోందనీ, దీంతో నిధుల కేటాయింపుల్లో స్పష్టత పెరగడమే కాకుండా, కేంద్రం - రాష్ట్రాల మధ్య 'సహకార సమాఖ్య' స్ఫూర్తి మరింత బలపడుతుందనీ అన్నారు.

కార్మిక సమస్యలపై డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్నప్పటికీ, భారత్ నేడు వ్యవసాయ రంగంలో శ్రామికుల కొరతను ఎదుర్కొంటోందని తెలిపారు. వ్యవసాయం, అనుబంధ గ్రామీణ కార్యకలాపాల్లో కార్మికులను తిరిగి భాగస్వాములను చేయడం ద్వారా.. కొత్త చట్టం ఈ సమస్యను పరిష్కరిస్తుందన్నారు.

కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్ స్పష్టం చేశారు. వీబీ- జీ రామ్ జీ చట్టంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి వెళ్లకుండా చూసేందుకు ప్రత్యేకంగా ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులను కోరారు.కొత్త చట్టం వీబీ- జీ రామ్ జీని ప్రవేశపెట్టడమంటే పాత చట్టాన్ని నీరుగార్చడం కాదని ఎన్ఐఆర్డీపీఆర్ ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్ వ్యాఖ్యానించారు. ఎంజీఎన్ఆర్జీఏ చట్టానికి సవరణలు చేయాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ ప్రముఖంగా ప్రస్తావించారు. మెరుగైన ఫలితాలు లక్ష్యంగా చేసుకున్న దిద్దుబాటు చర్యగా దీనిని అభివర్ణించారు.వివిధ పత్రికలు, చానళ్లకు చెందిన జర్నలిస్టులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఎన్ఏఏఆర్ఎం సీనియర్ అధికారులు, పీఐబీ మీడియా, కమ్యూనికేషన్ అధికారి వి. గాయత్రి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## కాలుష్య రహిత తెలంగాణ కోసం సహకరించాలి :మంత్రి పొన్నం

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** తెలంగాణ ను కాలుష్య రహిత తెలంగాణగా మార్చే దిశలో తమ ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసిందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ రోజు శాసన సభలో ప్రశ్నోత్సరాల సమయంలో ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఈవి పాలసీని తీసుక వచ్చామని తెలిపారు. ఫలితం గా తెలంగాణ కాలుష్య రహితంగా మారే అవకాశం తొందర్లోనే వస్తుందని తెలిపారు. పీఎం ఈ డ్రైవ్ కింద ప్రస్తుతం రాష్టంలో 875ఈవి ఆర్ టీ సీ బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. త్వరలో మరో 2800బస్సులు అందుబాటులోకి రానున్నాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు. వరంగల్ కార్పొరేషన్‌కు 100బస్సులు, నిజామాబాద్ కార్పొరేషన్ కు 50బస్సులు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నాయని ఆయన వెల్లడించారు.కొత్త ఈవి లకు ఎటువంటి రిజిస్ట్రేషన్ చార్జీలు వసూలు చేయడం లేదని, పన్నును కూడా 100శాతం మినహాయించిందని తెలిపారు. 2030నాటికి మొత్తం బస్సులలో 35శాతం ఈవి బస్సులు ఉండాలని 2035నాటికి మొత్తం బస్సులలో 80శాతం విద్యుద్దీకరించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు.

## నూతన అగ్నిమాపక కేంద్రాలకు ప్రతిపాదన :మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** తెలంగాణలో పలు ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్టు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మొత్తంగా 58 కేంద్రాలకు ప్రతిపాదనలు పంపినట్టు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్త గూడెం, మహబూబ్ నగర్, ఖమ్మం, ఆదిలాబాద్, వికారాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరం బీమ్ ఆసిఫాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, మెదక్, భువనగిరి యాదాద్రి, మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మంచిర్యాల, సిద్దిపేట్, సంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కరీంనగర్, నల్గొండ, సూర్యాపేట, సంగారెడ్డిలోని వివిధ ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల సభకు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. యస్ఆర్ అండ్ బి జిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరగనున్న ఈ సభకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జనవరి 18న మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి ఖమ్మం చేరుకునే ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ కావడంతో లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని ఆ పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ బహిరంగ సభకు సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారు. ఖమ్మంలో జరిగే ఈ సభ సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఘన ముగింపుగా నిలవనుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## అసెంబ్లీలో సీఎంతో పీసీసీ చీఫ్ కీలక భేటీ



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. మంగళవారం ఉదయం గంట పాటు ఇద్దరు నేతలు మధ్య పలు కీలక అంశాలపై చర్చ జరిగిందని సమాచారం. ప్రధానంగా 8వ తేదీన గాంధీ భవన్లో జరిగే టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశంలో ఎజెండా అంశాలపై ఇద్దరు చర్చించారని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం, పథకం పేరు మార్చడం పై చేయాల్సిన ఆందోళన కార్యక్రమాల గురించి సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమాలోచన చేశారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన కృష్ణ, గోదావరి జలాల పిపిటి విషయంలో కూడా చర్చ.. పిపిటి అంశంలో ప్రభుత్వం ప్రజలకు మంచి సమాచారాన్ని అందించినట్టు తెలిపిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు.అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికలపైనా సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌లు మాట్లాడుకున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ విషయంలో డివిజన్, వార్డ్ ఆభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ప్రతి వార్డు, డివిజన్ ల నుంచి 6 గురు చొప్పున అభ్యర్థుల ప్రతిపాదనలను స్వీకరించి ఒక సర్వే నిర్వహించి సరైన అభ్యర్థులను ఎంపిక చేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను సాధించేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం.

# సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను రాబోయే 2026 మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం అసెంబ్లీలో సింగరేణి పై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు డిప్యూటీ సీఎం సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామని చెప్పారు. 176 పారామెడికల్ సిబ్బంది అంతర్గత నియామకం ప్రక్రియ కొనసాగుతున్నదని వెల్లడించారు. రామగుండంలో క్యాత్ లాబ్ నిర్మాణం పిపిపి మోడల్ లో చేపడుతున్నామని కాంట్రాక్ట్ అవార్డు కూడా పూర్తయిందని తెలిపారు 75 రోజుల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇండ్ల నిర్మాణం కొరకు స్థల కేటాయింపు అంశాన్ని బోర్డులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాల వల్ల రాష్ట్రంలోని బొగ్గు గనులను నేరుగా సింగరేణికి కేటాయించకుండా వేలం నిర్వహిస్తున్నారని, దీనివల్ల ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికుల



సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం లేదా సింగరేణి సంస్థపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కేవలం బ్యాంకుల ద్వారానే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వెల్లడించారు. సింగరేణిలో విజయవంతంగా అమలు చేస్తున్న ఈ కోటి రూపాయల బీమా పథకాన్ని, అదే తరహాలో విద్యుత్ శాఖలోని డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# మార్చి నాటికి భూభారతి కొత్త పోర్టల్




## ఒకే గొడుగు కిందకు రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్‌మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** రెవెన్యూ, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్, సర్వే- ల్యాండ్ రికార్డ్స్ విభాగాలను భూభారతి పోర్టల్‌లో ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని ఈ పోర్టల్‌ను మార్చి నాటికి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు, పారదర్శకంగా ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించామని వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, దేవాదాయ, అటవీ, వక్ఫ్ భూములు తదితర అన్ని వివరాలు కనిపించేలా పోర్టల్‌లో పొందుపరిచామని తెలిపారు. మంగళవారం నాడు నాంపల్లిలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెస్సా) నూతన సంవత్సర డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వ పదేళ్ల పాలనలో రెవెన్యూ వ్యవస్థలో ఎదుర్కొన్న సమస్యల నుంచి విముక్తి లభిస్తుందనే నమ్మకంతో తెలంగాణ ప్రజానీకం ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పదేళ్ల కాలంలో భ్రష్టు పట్టిన రెవెన్యూ వ్యవస్థను ఒక్కో మెట్టు పేర్చుకుంటూ గ్రామ స్థాయి వరకు బలోపేతం చేశామని ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని అయితే ఇవి సరిపోవని ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని మంత్రి అన్నారు. రాష్ట్రంలో దశాబ్దాలుగా సాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా గడచిన రెండేళ్లలో ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి పోర్టల్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతుల భూములకు సంబంధించి గుండెకాయలాంటి సర్వే విభాగాన్ని పటిష్టపరుస్తున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే 3500 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోవడం జరిగిందని వారం రోజుల్లో మరో మూడువేల మందిని తీసుకోబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తమ ప్రభుత్వం అర్థం చేసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ఇబ్బందుల వల్లే కొంత ఆలస్యం జరుగుతుందని ప్రభుత్వం తరపున ప్రభుత్వ ఉద్యోగులకు అందాల్సిన అన్ని ప్రయోజనాలను అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్, కోశాధికారి రమణారెడ్డి, కల్చరల్ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, టిఎన్‌జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస్, జగదీష్, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్‌లో గంజాయి అమ్మకాలు..

### - 310 గ్రాముల గంజాయి సీజ్.ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్ (మెట్రో న్యూస్) :**నిన్న మొన్నటి వరకు జిమ్ముల్లో కండరాలు పెరగడానికి ఒక రకమైన ఇంజక్షన్లను అమ్ముతున్నారని విన్నాం కానీ.. నేడు జిమ్ముల్లో గంజాయి కూడా అమ్ముతున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది.నడుపుతుంది జీమ్. జిమ్‌కు వచ్చె వారికి గంజాయి అమ్మకాలు జరుపు తున్న జీమ్ ఓనర్‌ను, గంజాయి తీసుక వెచ్చె వ్యక్తిని ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ నాగరాజు సిబ్బంది కలిసి దాడి చేసి పట్టుకున్నారు. మాదవనగర్ కాలనీ మైసూర్ బేకరీ సమీపంలో ఉన్న జీమ్‌లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు ఎస్టీఎఫ్ డీ టీమ్ సీఐ సిబ్బంది నిర్వహించిన దాడిలో 310 గ్రాముల గంజాయి లభించింది.జీమ్‌కు వచ్చె కస్టమర్లకు అడిగిన వారికి గంజాయిని అమ్ము తున్నట్లు జిమ్ ఓనర్ బిర్‌దర్ సునీల్ తెలిపారు. గంజాయిని పోటూరు అజయ్ అనే వ్యక్తి తీసుక వచ్చి ఇస్తాడని తెలుపడంతో ఆతడిని కూడ అరెస్టు చేశారు.నిందితుల వద్ద నుంచి గంజాయి, రెండు సెల్ ఫోన్లను, ఒక టూ వీలర్‌ను స్వాధీనం చేసుకొని కూకట్‌పల్లి ఎక్సైజ్‌ఖ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ తెలిపారు.

## సామాజిక తెలంగాణ కోసం కలిసి నడుద్దాం

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ (మెట్రో న్యూస్):**సామాజిక తెలంగాణ సాధన కోసం కలిసి నడుద్దామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు నిచ్చారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవితను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటిం చేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జాగృతి కార్యకర్తలు, అభిమానులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి, కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి కా ర్మికులు, ఉద్యమకారులు తరలి వచ్చారు. దీంతో హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయం కిక్కిరిసిపోయింది. జాగృతి కార్య కర్తలు, అభిమానులు జై కవితక్క అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. తెలంగాణ కోసం మీ ఆధ్వర్యంలో రాబోయే పార్టీకి తమ మద్దతు ఉంటుందని వారంతా కవితకు భరోసా ఇచ్చారు. సిం గరేణి కార్మికులు, హెచ్ఎంఎస్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీసీ సంఘం, అన్ని యూనివర్సిటీల విద్యార్థి సంఘాలు, తొలి మరియు మలి దశ ఉద్యమకారుల జేఏసీ, తెలంగాణ ప్రాంతీయ ఉద్యమ సమితి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ, ఉద్యమకారుల జేఏసీ స్టేట్ కమిటీ, తెలంగాణ పొలిటికల్ జేఏసీ, ఆటో యూనియన్ నాయకులు, మహిళా సంఘాలు, కుల సం ఘాల నాయకుల బాధ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కవితను కలిసిన వారిలో ఉన్నారు. కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే పార్టీ ద్వారా తెలంగాణలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్న నమ్మకం ఉందని వారంతా అన్నారు. కలిసి నడుస్తామని ధైర్యమిచ్చారు. దీంతో కవిత చాలా సంతోషం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం పెట్టి ఇంత దూర వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే నిరంతరం తన పోరాటం ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్దతిలో నడిచే తమకు అందరూ మద్దతివ్వాలని కోరారు. అంతకుముందు ఉదయం జాగృతి కార్యాలయంలో రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ అత్యవసర సమావేశం జరిగింది. కల్వకుంట్ల కవిత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం, 23 అనుబంధ విభాగాలరాష్ట్రఅధ్యక్ష,కార్య దర్శులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మేడారం భక్తులకు టోల్ గేట్ భారం?



**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు టోల్ గేట్ లో చెల్లింపులు అదనపు భారం కానున్నాయా? 2026 జనవరి 28 నుంచి 31 వరకు కోట్లాది భక్తులు తరలివచ్చే క్రమంలో టోల్గేట్ల వద్ద వసూళ్ల కోసం వాహనాలను ఆపితే పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి, మేడారం జాతర సమయంలో టోల్ వసూళ్లను రద్దు చేయాలని మేడారం భక్తులు కోరుతున్నారు.గత నాలుగు రోజుల క్రితం సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ - విజయవాడ హైవేపై టోల్ ఫీజు రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం రాష్ట్రంలో కొత్త చర్చకు దారితీసింది. ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే వాహనదారులకు మాత్రమే ఈ వెసులుబాటు కోరడంపై సోషల్ మీడియాలో తెలంగాణ వాదుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తాజాగా మీడియాతో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు.తెలంగాణ కుంభ మేళాగా పిలుచుకునే మేడారం సమ్మక్క- సారలమ్మ మహాజాతర 2026 జనవరి 28 నుంచి 31 వరకు జరగనుంది. ఈ జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఊరటనిచ్చేలా టోల్ ఫీజు మినహాయింపును ప్రభుత్వం పరిశీలిస్తోందని



మంత్రి వెల్లడించారు. సంక్రాంతికి ఏపీ వైపు వెళ్లే వారికే కాదు, మన తెలంగాణ గడ్డపై జరిగే అతిపెద్ద జాతర మేడారానికి వెళ్లే భక్తుల కోసం కూడా టోల్ ఫీజు మినహాయింపుపై కసరత్తు చేస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు. కేవలం ఒక ప్రాంతానికే కాకుండా రాష్ట్రంలోని ప్రయాణికులందరి సౌకర్యాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుందని ఆయన వివరించారు.హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాలన్నీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్‌హెచ్ఏఐ () పరిధిలోకి వస్తాయని మంత్రి గుర్తు చేశారు. అందుకే పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశామని, ఇందులో ఎలాంటి రాజకీయ వివక్ష లేదని ఆయన పేర్కొన్నారు. కేవలం కొన్ని వర్గాల ప్రజలను ఉద్దేశించే ఈ నిర్ణయం తీసుకున్నామన్న సోషల్ మీడియా ప్రచారాలను తాము పట్టించుకోమని, తమ లక్ష్యం ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించడ మేనని తేల్చి చెప్పారు.ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతర కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించి, ఏర్పాట్లు చేస్తోంది. మేడారం భక్తులకు తాగు నీరు, రవాణా, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎక్కడా లోటు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశించారని కోమటిరెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో టోల్ ఫీజు మినహాయింపు కూడా అమలైతే.. ప్రైవేటు వాహనాల్లో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆర్థికంగా పెద్ద ఊరట లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో?చూడాలి మరి!.

## వెంకటేశ్వరనగర్ 33వ బ్లాక్ అధ్యక్షుడిగా దినేష్ కుమార్



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** వెంకటేశ్వరనగర్ లోని 33వ బ్లాక్ నూతన అధ్యక్షుడిగా దినేష్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిని కాలనీవాసులు అభినందించారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ మాట్లాడుతూ, కాలనీవాసులు తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. కాలనీలో మంచినీటి సమస్య , డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, అందరి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసయ్య, రాజగోపాల్ చారి, నర్సింగ్, దుర్గారావు, విశాల్, వేణుగోపాల్, రమేష్, శ్రీధర్, సిద్ధిరాములు, నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్లు నిర్వహించే శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

### - ఇటుకల ఫౌండేషన్ చైర్మన్ ఇటుకల సత్యనారాయణ రెడ్డి ముక్కునూర్లో నేడే ఉచిత శంకర కంటి ఆసుపత్రి వైద్య శిబిరం

**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:**శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్‌గూడ, హైదరా బాద్, జిల్లా అందత్వ నివా రణ సంస్థ,ఇటీకాల ఫౌం డేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయ వలసిం దిగా సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు, ఇటు కల ఫౌండేషన్ చైర్మన్ ఇటీకాల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నగరంలోని నాన్నకురాగం గూడాలో గల శంకర కంటి ఆసుపత్రి, ఇటుకల ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



కంటి వైద్య శిబిరం 07 జనవరి 2026 బుధవారం ఉదయం 9:00 గంటల నుండి 3:30 గంటల వరకు ఇబ్రహీం పట్నం మండలం ముక్కునూరు గ్రామంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ చిన్న,పెద్దలు, వృద్ధులకు ఉచిత వైద్య సేవలు, ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని తెలిపారు.ఎంపిక చేయబడ్డ వారికి కంటిలోన అద్దం అమర్చే శస్త్ర చికిత్స, ప్రయాణ ఖర్చులు, భోజన, వసతి సౌకర్యం ఉచితంగా శంకర ఆసుపత్రి కల్పించడం జరుగుతుందని, బస్సులో తీసుకెళ్లి చికిత్స అనంతరం తిరిగి వాళ్ల ఊర్లో బస్సులోనె దిగా పెట్టడం జరుగుతుందని, కంటి వైద్య సేవల కోసం వచ్చే ప్రజలు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కా ర్డు జిరాక్స్ కాపీలు ఫోన్ నెంబర్ తీసుకొని రావాల్సిందిగా కోరారు.

## తెలంగాణలో గల్లీ రౌడీయిజం!

### రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ బహిరంగ లేఖ




**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న అరాచక, అప్రజాస్వామిక పాలనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ కుమార్ దాసోజు విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి రాసిన సుదీర్ఘ బహిరంగ లేఖలో, తెలంగాణలో నెలకొన్న నైతిక మరియు రాజ్యాంగ సంక్షోభాన్ని ఆయన ఎండగట్టారు. ఢిల్లీలో రాజ్యాంగం పట్టుకుని మొహబ్బత్ కీ దుకాణ్ (ప్రేమ దుకాణం) అని మాట్లాడే రాహుల్ గాంధీకి, తెలంగాణలో రేవంత్ రెడ్డి తెరిచిన బూతుల కబేళా కనిపిస్తలేదా? అని ఆయన నిలదీశారు.ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ సాక్షిగా, ప్రతిపక్ష నాయకులను బడవ అని అత్యంత హేయంగా సంబోధించడం రేవంత్ రెడ్డి అరాచకత్వానికి పరాకాష్ట అని శ్రవణ్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక పదం కాదు, తెలంగాణ సమాజంపై జరిగిన దాడి అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి తోలు తీస్తా, పేగులు మెడలో వేసుకుంటా అంటూ సర్పంచులను, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడం ఒక ముఖ్యమంత్రికి తగునా? అని ప్రశ్నించారు. పాలనలో సంస్కారం పోయి, గల్లీ రౌడీల భాష రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. చిన్నారుల ముందే మాజీ ముఖ్యమంత్రిపై అత్యంత అసభ్య పదజాలంతో విరుచుకుపడటం ద్వారా, రేవంత్ రెడ్డి భావి తరాలకు ఏం సందేశం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ సంస్కృతినే కలుషితం చేస్తోందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చిన మార్పు కేవలం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు, బ్రోకర్ల రాజ్యం, మరియు అదానీ వంటి కార్పొరేట్ల కోసం ఆదివాసీ రైతులపై దాడులు చేయడమేనా? అని ఎద్దేవా చేశారు. గాంధేయ విలువలను తుంగలో తొక్కి, గల్లీ భాషను పాలనగా మార్చడమేనా కాంగ్రెస్ సిద్ధాంతం? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి అరాచక ప్రవర్తనపై రాహుల్ గాంధీ మౌనం వహించడం అంటే, ఆయన చేస్తున్న పాపాల్లో భాగస్వామి కావడమేనని శ్రవణ్ స్పష్టం చేశారు. మీరు చెప్పే మాటలకు, చేసే చేతలకు పొంతన లేకపోతే.. తెలంగాణ ప్రజలు ఇచ్చే తీర్పు కేవలం రాష్ట్రానికే పరిమితం కాదని, అది దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పతనానికి నాంది పలుకుతుందని హెచ్చరించారు.

## వ్యవసాయ డైరీ ఆవిష్కరణ

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం 2026 వ్యవసాయ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. లకిడికపూల్ నందలి ఫ్టీసీసీఐ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, రైతు కమిషన్ సభ్యులు కేవీ నరసింహారెడ్డి రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాస రావు , ప్రధాన కార్యదర్శి శ్యామ్ తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి సంఘ రాష్ట్ర అధ్యక్షులు వి. వి. రవీందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తులసిరాం వైస్ చైర్మన్ సత్యనారాయణ విశ్రాంత వ్యవసాయ అధికారుల సంఘ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి తెలంగాణ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు 1982వ సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం డైరీ ఆవిష్కరణ జరుగుతుందని వ్యవసాయ అధికారులు రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ .జి. చిన్నారెడ్డి ఈ సందర్భంగా కోరారు . రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వ్యవసాయదారుల సమస్యలతో పాటు వ్యవసాయ అధికారుల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తుందని తెలియజేశారు. వ్యవసాయ అధికారులు ఉన్నతితో పాటు రైతులు అభ్యున్నతికై రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం పని చేస్తుందని వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ బి. కృపాకర్ రెడ్డి



తెలిపారు, తెలంగాణ రాష్ట్రం గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ప్రధాన సమస్యలు అయినటువంటి పిఆర్సీ డీ. ఏ. ల సాధన, ఏరియర్స్ ని సాధించడం, హెల్త్ కార్డులు తదితర సమస్యల్ని రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా పరిష్కరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలి

గ్రామీణ తాగునీటిపై మంత్రి సీతక్క సమీక్ష

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామీణ తాగునీటి సరఫరాపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మంగళవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు, ఎస్ఈలు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. “ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించాలి. సమస్య తలెత్తిన తర్వాత స్పందించడం కాదు, ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యం” అని అన్నారు.పంపు సెట్లు పాడైన చోట్ల వెంటనే మరమ్మతులు చేపట్టాలని, చిన్న లోపాల వల్ల పెద్ద సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా వేసవిలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గత ఏడాది పకడ్బందీ ప్రణాళికలతో రాష్ట్రంలో తాగునీటి సమస్యలు రాకుండా నియంత్రించగలిగామని మంత్రి గుర్తుచేశారు. ఈ ఏడాది కూడా రిజర్వాయర్లలో తగినంత నీటి లభ్యత ఉందని, అయితే ఎప్పటికప్పుడు నీటి నిల్వలను అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.



అదే సమయంలో, కొన్ని చోట్ల మిషన్ భగీరథ సిబ్బంది స్వలాభం కోసం అవసరం లేకపోయినా కొత్త బోర్లు వేయాలని ప్రోత్సహిస్తున్నారని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. “అవసరం లేని కొత్త బోర్ల వల్ల డబ్బు, శ్రమ రెండూ వృథా అవుతున్నాయి. దీనిపై కఠినంగా చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. మేడారం మహా జాతర దృష్ట్యా తాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. జాతర సందర్భంగా ఎలాంటి నీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ అధికారులను ప్రత్యేకంగా నియమిస్తామని చెప్పారు. ఈ నెల 10వ తేదీన మేడారంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు.

## సంస్కరణలతోనే వికసిత భారత్ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**మానేసర్(మెట్రో న్యూస్):** బొగ్గు శాఖకు సంబంధించి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అధ్యక్షతన రెండు రోజుల పాటు చింతన్ శిబిర్ కార్యక్రమం మానేసర్ లో జరిగింది. బొగ్గు రంగం పనితీరు, తీసుకొస్తున్న సంస్కరణలు, సంస్థాగతంగా తీసుకురావల్సిన మార్పులు వంటి వాటిపై సుదీర్ఘ చర్చ జరిగింది. చింతన్ శిబిర్ లో భాగంగా అన్ని పీఎస్‌యూల పని తీరు మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సంస్కరణల గురించి ఫలవంతమైన చర్చ జరిగింది. ఎప్పటికప్పుడు సబ్సిడరీలు వార్షిక ప్రణాళికతో పాటు 2030 నాటికి ఏం సాధించాలనే దానిపై కూడా ప్రణాళికలు రూపొందించుకోవాలని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్ కు అనుగుణంగా ఒక ప్రణాళికాబద్ధంగా అందరమూ కలిసి ముందుకు వెళ్లాలన్నారుదేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం బొగ్గు రంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చాం. ఈ సంస్కరణలు క్షేత్ర స్థాయిలో అమలు కావాలి. అప్పుడే వికసిత భారత్ లక్ష్యాలను మనం చేరుకునే అవకాశం ఉంటుంది. మరిన్ని సంస్కరణలు తీసుకువచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నాం. సబ్సిడరీలు ఆయా సంస్థలను బలోపేతం చేసేందుకు యాక్షన్ ప్లాన్‌తో ముందుకు రావాలి. కోల్ గ్యాసిఫికేషన్ విషయంలో ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.ప్రపంచంలో, దేశంలోని బెస్ట్ ప్రాక్టీసెస్ ను పరిశీలించి వాటిని అనుసరించే ప్రయత్నం చేయాలని కంపెనీల ఎదుగుదల, కార్మికుల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట వేయాలన్నారుప్రతి సబ్సిడరీ వద్ద ప్రతి మైన్‌కు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ఉండాలి. హోల్ ఆఫ్ గవర్నమెంట్ అప్రోచ్ తో ఎలా పనిచేయాలో ఆలోచించాలి. దీనిపై సబ్సిడరీలు సరైన సూచనలు చేయాలి.2026 చివరి వరకు ఏం చేయాలనే దానిపై సునిశిత విమర్శ చేసుకోవాలి. సరైన యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలి. నష్టాలు చవిచూస్తున్న మైన్స్‌పై దృష్టి తగ్గించి.. ఎక్కువ ఉత్పత్తి, ఎక్కువ లాభం జరిగే వాటిపై దృష్టి సారించాలి. రెవెన్యూ షేరింగ్‌పై.. ప్రైవేట్




కంపెనీలతో మాట్లాడాలి. మైనింగ్ యాక్టివిటీ ప్రారంభమయ్యేందుకు పడుతున్న 7 ఏళ్ల సమయాన్ని తగ్గించేందుకు ఎలా తగ్గించాలనే దానిపై ఆలోచన చేయాలి. సబ్సిడరీ వారీగా మేధోమథనం జరగాలి గనుల తవ్వకంలో పరికరాల వినియోగాన్ని పెంచేందుకు మెరుగైన ప్రణాళిక, పర్యవేక్షణ ద్వారా ఆపరేషనల్ లోపాలను తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దు. కఠినమైన భద్రతా ప్రమాణాలు, పర్యవేక్షణ బాధ్యతలను బలోపేతం చేయాలి. ‘జీరో యాక్సిడెంట్స్’ లక్ష్యంగా పనిచేయాలి. పర్యావరణ పరిరక్షణకు కూడా కృషి చేయాలన్నారుదేశీయ ఉత్పత్తి పెరుగుదల, మెరుగైన లాజిస్టిక్స్ కారణంగా బొగ్గు దిగుమతులు గణనీయంగా తగ్గాయి. దీంతో రూ.60 వేల కోట్ల మేర విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయగలిగాం. ఈ సందర్భంగా రాంచీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోల్ మేనేజ్‌మెంట్ లో నూతనంగా నిర్మించిన ఎగ్జిక్యూటివ్ హాస్టల్‌ను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, అదనపు కార్యదర్శి శ్రీమతి రూపిందర్ బ్రార్, అదనపు కార్యదర్శి సనోజ్ కుమార్ ఝా, కోలిండియా లిమిటెడ్ చైర్మన్, కోలిండియా సబ్సిడరీల సీఎండీలు, బొగ్గు శాఖ అధికారులు హాజరయ్యారు.

## మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ) ఎన్నికలకు ముందు పునాదిస్థాయి



హైదరాబాద్, (మెట్రో న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కా ర్పొరేషన్ (జిహెచ్ఎంసీ) ఎన్నికలకు ముందు పునాదిస్థాయి కార్యకర్తల చొరవకు ప్రాధాన్యం ఇచ్చేందుకు, మెరిట్ ప్రాతిపదికన నాయకత్వ బాధ్యతలు కల్పించేందుకు, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) పునః వ్యవస్థీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది.హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడుసయ్యద్‌ఖాలిద్ సైఫుల్లా,పీసీసీపరిశీలకులు మొహమ్మద్ జావీద్‌లు సమావేశం అయ్యారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో కలిసి, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, అధికార ప్రతినిధుల వంటి కీలక పదవుల అభ్యర్థులతో మంగళవారం వారు భేటీ అయ్యారు. ఈ సమావేశాలు హైదరాబాద్ డీసీసీ పరిధిలోని ముఖ్యమైన ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలు, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, యాకుత్‌పురా, చార్మినార్ మరియు మలక్‌పేట. ఇంచార్జ్ లతో వారు బేటీ అయ్యారు. ఈ సందర్భంగాఖాలిద్ సైఫుల్లా, మీడియా తో మాట్లాడారు.త్వరలోనే హైదరాబాద్ డీసీసీకి కొత్త టీమ్‌ను ప్రకటిం చనున్నట్టు తెలిపారు. గతంలో జరిగిన నామినేషన్ ప్రాతిపదికన నియా మకాలకు బదులుగా, ఈసారి పార్టీ పారదర్శకతతో కూడిన సంప్ర దింపుల ప్రక్రియను అనుసరిస్తోందని ఆయన తెలిపారు. “ఇది నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వడమే కాదు, అన్ని స్థాయిల్లోనూ సరైన వ్యక్తులను ఎంపిక చేయడంపై దృష్టిపెడు తోంది,” అని ఆయన అన్నారు.హైదరాబాద్ డీసీసీ పదవుల కోసం ప్రారం ఖభించిన ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ జనవరి 4న ముగిసిందని పాతబస్తీ అంతటా కార్యకర్తల నుంచి విస్తృత స్పందన వచ్చినట్టు ఖాలిద్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతున్నందుకే ఈ ఉత్సాహం కనిపిస్తోందని ఆ యన చెప్పారు.డీసీసీ ఇప్పుడు జిహెచ్ఎంసీ ఎన్నికల కోసం సన్నాహాలు ప్రారంభిస్తోందని, డీసీసీ పరిధిలోని 44 వార్డుల స్థాయిలో త్వరలోనే కా ర్యాచరణ ప్రారంభమవుతుందని తెలిపారు. త్వరలోనే వ్యూహాత్మక సమావేశం కూడా నిర్వహించనున్నామని తెలిపారు.పాతబస్తీలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాథమిక విజయాలను హైలైట్ చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత ఫైన్ రైస్ పం పిణీ వంటి పథకాల ద్వారా 70 శాతం పైగా ప్రజలు ప్రయోజనం పొం దుతున్నారని తెలిపారు.భూమిపై మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో కనిపించని నిజమైన పాలనను ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్నారు,” అని ఆయన అన్నారు. పాతబస్తీలో జరుగుతున్న మెట్రో రైల్ పనులు కూడా అభివృద్ధి పట్ల ప్రజల నమ్మకాన్ని పెంచా యన్నారు.ఓటర్లను గెలుచుకోవడం మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలతో కూడిన పాలనకే కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోందని ఖాలిద్ స్పష్టం చేశారు. “పాతబస్తీని దశాబ్దాల పాటు నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు వాస్తవిక అభివృద్ధి కనిపిస్తోంది. ఇది ప్రారంభం మాత్రమే,” అని ఆయన పేర్కొన్నారు.డీసీసీ కార్యదర్శుల తుది జాబితాను దరఖాస్తుల పరిశీలన అనంతరం విడుదల చేస్తామని ఖాలిద్ తెలిపారు. ఎంపిక ప్రక్రియలో మహిళలు, యువత, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీలకు తగిన ప్రాధాన్యం కల్పించబడుతుందని, ఇది ఏఐసీసీ పరిశీలకుల సిఫార్సుల ప్రకారమేనని స్పష్టం చేశారు.

# మున్సిపాలిటీల్లో ఓటరు జాబితా పై అభ్యంతరాలను పరిష్కరించేందుకు కృషి చేస్తా





### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

మెట్రో న్యూస్ వనపర్తి మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి మున్సిపాలిటీల్లో ప్రచురించిన ఓటరు జాబితా పై రాజకీయ పార్టీల అభ్యంతరాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో ఫోటోలు లేకపోవడం సహా, డబల్ ఓట్లు, తప్పుగా వార్డులు మ్యాప్ కావడం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వాటిల్లో సౌకర్యాలపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలపై కలెక్టర్ స్పందిస్తూ ప్రస్తుతం ప్రచురించిన ఓటరు జాబితాలో ఫోటోలు లేని విషయం వాస్తవమని, ఫోటోలతో కూడిన ఓటరు జాబితా ప్రచురించే విధంగా ఎన్నికల సంఘానికి నివేదిస్తామని తెలియజేశారు. అదేవిధంగా డబుల్ ఓట్ల అంశంపై అటువంటివి ఏవైనా ఉంటే తప్పనిసరిగా డిలీట్ చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీల ప్రతినిధుల దృష్టిలో ఏవైనా ఇంకా ఉంటే అధికారులకు సమర్పించితే డిలీట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా వార్డు మ్యాపింగ్ లో తప్పుల్ని కూడా అభ్యంతరాల ఆధారంగా సరి చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో గ్రామీణ ఓటర్లు నమోదయి ఉంటే వారిని తప్పనిసరిగా తొలగించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల దృష్టిలో అలాంటి ఓటర్లు ఎవరైనా ఉన్నట్లు తెలిస్తే అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా తొలగించవచ్చని సూచించారు. అనంతరం 10వ తేదీన ఫైనల్ డ్రాఫ్ట్ పబ్లిక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీకి ఓటర్ జాబితా కాపీలను తప్పనిసరిగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ 2000 పైగా ఓటర్లు ఉన్న వార్డుల్లో మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. మిగతా వార్డుల్లో రెండు పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేలమర్రి గ్రామానికి బాస్ సౌకర్యం కల్పించాలి... బచ్చలికూరి సురేందర్



మెట్రో న్యూస్, (జనవరి 06) మునగాల:నేలమర్రి గ్రామానికి బాస్ సౌకర్యం కల్పించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బచ్చలికూరి సురేందర్ అన్నారు.మండల పరిధిలో నేలమర్రి గ్రామానికి బస్ సర్వీసులను పునరుద్ధరించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బచ్చలికూర సురేందర్ ఓ ప్రకటనలో కొరారు. గతంలో నేలమరి గ్రామానికి కోదాడ నుండి మునగాల తాడువాయి వెంకట్రాంపురం మీదుగా బస్ సర్వీసులు నడిచేవి కానీ వాటిని గత కొంత కాలంగా నిలిపివేయడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ముఖ్యంగా పై చదువుల కోసం పట్టణాలకు వెళ్లే వారికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు.కోదాడ ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో ప్రయాణికులు , ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు.

## ఏ బి వి పి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చత్రపతి చౌహాన్.



మెట్రో న్యూస్ అచ్చంపేట (జనవరి 6):ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అచ్చంపేటకు చెందిన చత్రపతి చౌహాన్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసిన చౌహాన్ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా చత్రపతి చౌహాన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక -గ్రామ అధ్యక్షుడిగ కాంపల్లి బాలకీస్టయ్య

మెట్రో న్యూస్:- (ఉప్పునుంతల జనవరి 06)ఉప్పునుంతల మండలం కంసానిపల్లి గ్రామంలో మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు నిన్న రాత్రి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎడెల్లి ఆంజనేయులు మాదిగ,హాజరై మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు పార్టీలకు అతీతంగా ఉన్నపుడే ఐక్యత భావంతో ఉంటూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ సమావేశం అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులు గా కాంపల్లి బాలకీస్టయ్య అధికారప్రదినిగా ఎల్లపాకుల వెంకయ్య ప్రధానకార్యదర్శి గా



కాంపల్లి పర్వతాలు ఉపాధ్యక్షులుగా కుందేటి వెంకయ్య దండోరా సీనియర్ నాయకులు ఎల్లపాకుల తిరుపతయ్య,ఉల్పర రమేష్, కాంపల్లి బీమయ్య ,శంకర్ , రామస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం : నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి



మెట్రో న్యూస్ కల్వకుర్తి టౌన్ కాయితి ఆశాదీప్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యకుడిగా ఎన్నికైన సందర్భంగా నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ఆశాదీప్ రెడ్డిని తన నివాసానికి స్వయంగా ఆహ్వానించారు,ఎంపీ మల్లు రవి ఆహ్వానం మేరకు మంగళవారం రోజు హైదరాబాద్ లోని తన నివాసంలో ఆశాదీప్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆశాదీప్ రెడ్డికి బోకే తో ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ ఈ విజయం ఆశాదీప్ రెడ్డి కష్టానికి నిదర్శనమని,రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో పార్టీ క్లీన్ స్వీప్ చేయాలని వారు పిలుపునిచ్చారు, ఆశాదీప్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడి పదవి కైవసం చేసుకోవడం నియోజకవర్గ పార్టీ శ్రేణుల్లో కొత్త నూతనోత్తేజాన్ని నింపిందని హర్షం వ్యక్తం చేశారు,నూతనంగా ఎన్నికైన సర్పంచులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి,కొత్త ప్రణాళికలతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాయితి సాయి రెడ్డి,టిపిసిసి కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్,వెల్దండ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్,అమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నర్సింహా,వివిధ గ్రామాల నూతన సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో ఉన్న బోరును గతంలో వాడకుండా వదిలేసినారు



మెట్రో న్యూస్ జడ్చర్ల జడ్చర్ల నియోజకవర్గం లోని రూరల్ గ్రామం గంగాపూర్ 12వ వార్డులో ఉన్న బోరును వాడుకోకుండా వదిలేసినారు గతంలో మంగళవారం నూతన సర్పంచి బండ గిరి ప్రసాద్ యాదవ్ గ్రామంలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి అందులో భాగంగానే ఎస్సీ కాలనీ ఉన్న బోర్డులను బోర్ వెల్ తో కడిగియడం జరిగింది ఈ బోరు ద్వారా ఇక్కడ ఉంటున్న కుటుంబాల అందరికీ నీళ్ల సౌకర్యం ఉంటుందని సర్పంచి తెలిపారు రాబోయే ఎండాకాలంలో ఎటువంటి త్రాగునీరుకు కొరత ఉండకూడదని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ ఉప సర్పంచ్ రవి కిరణ్ వార్డు మెంబర్లు కురుమయ్య ఖదీర్ పెంటయ్య మార్కెట్ డైరెక్టర్ నారాయణరెడ్డి సత్తయ్య శంకర్ బాలు రక్షణ ఆనందం రాఘవరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు

## మా నీళ్లు మాకు కావాలి మా వసతులు మాకు కావాలి

### ఆంధ్ర నాయకులకు వత్తాసు పలుకుతున్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూరు మండలం మెట్రో న్యూస్ అమరచింత ఆత్మకూరు మండలాల పరిధిలోగల జూరాల డ్యామ్ ఆయకట్ట సందర్శించిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు నిరంజన్ రెడ్డి లక్ష్మారెడ్డి చిట్టెం రామ్మోహన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ వారు మాట్లాడుతూ పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రైాట్ లేక దూసుకుపోయిన నీటి పారుదల శాఖ ఎక్కడ కూడా అడ్డు ఆటంకాలు లేకుండా సాగునీరు కోసమే రైతులకు వానాకాలం యాసకన నీళ్లు అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు ఆంధ్ర రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న తెలంగాణ కాంగ్రెస్ నాయకులు జూరాల డ్యామ్ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్లు తీసుకుపోవడం సరైనది కాదని వాళ్లు అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జూరాల ఆయకట్టుకున్న ప్రతి రైతుకు రెండు పంటలకు సాగునీరు అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు ఇప్పుడు మీ ముఖ్యమంత్రి ఆంధ్ర పాలకులకు వత్తాసు పలుకుతూ తెలంగాణ రైతులకు నష్టం చేయడం సరికాదన్నారు జూరాల డ్యామ్ నుంచి ఎత్తిపోతల పథకం ప్రారంభించడం సరికాదన్నారు ఇలా చేసిన వ్యక్తులు తెలంగాణ రైతులకు అన్యాయం చేసిన వారిగా గుర్తించబడతారన్నారు టిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు సాగు మీరు అందించే విషయంలో ఎలాంటి జాప్యం చేయలేదని వారు గుర్తు చేశారు కృష్ణ జలాల కోసం టిఆర్ఎస్ పార్టీ పోరుబాట ఉమ్మడి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధులు నీటి బాధ్యత లేని ని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం శతకం చేపడతాం పాలమూరు ఎడారిగా మార్చి చేయించడమే కాంగ్రెస్ పార్టీ పనిగా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు ఎం ఎల్ సి నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి మరియు జనార్దన్ రెడ్డి రాజేందర్ రెడ్డి పట్నం నరేందర్ రెడ్డి పాల వెంకటేశ్వర్ రెడ్డి అంజన్న యాదవ్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మాజీ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మాజీ జెడ్పిటిసి చైర్మన్ రమణ గౌడ్ మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్ చెన్నకేశవ రెడ్డి పలుసు రమేష్ గౌడ్ మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కే మాణిక్యం సోహెబ్ హుస్సేన్ చిట్యాల రాము వారితో పాటు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాల రుణబకాయిదారులపై రెవెన్యూ రికవరీ చట్టం స్త్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్

### అప్పు కట్టకపోతే ఆస్తులు జప్తు

### సంఘ సభ్యులు బాధ్యులే

మెట్రో న్యూస్ బిజినపల్లి 6 జనవరి స్త్రీనిధి రుణబకాయిదారులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైనట్లు స్త్రీనిది మేనేజర్ విక్రమ్ కుమార్ తెలిపారు. మంగళవారం బిజినేపల్లి మండల మహిళ సమాఖ్యలో రెవెన్యూ రికవరీ చట్టం పై మహిళా సంఘ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న మహిళా సంఘాలలో కొందరు సభ్యుల అనాలోచిత చర్యల



కారణంగా మొండి బకాయిలు పేరుకు పోతున్నాయని దీని కారణంగా అర్హులైన ఎందరో సభ్యులు రుణం పొందలేని స్థితిలో ఉన్నారని ఇలాంటి సభ్యులపై రెవెన్యూ రికవరీ చట్టం ఉపయోగించి రికవరీ జరిపేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఉపయోగించడం ద్వారా మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేసి రుణానికి జమ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఒకవేళ సంఘ సభ్యురాలికి ఎలాంటి ఆస్తులు లేని పక్షంలో సంఘం బాధ్యులుగా ఉంటుందని ఇతర సభ్యులు బకాయి చెల్లింపు జరపవలసి వస్తుందని తెలిపారు. సంఘంలోని సభ్యులు పరస్పరం అవగాహన కల్పించుకొని బకాయిలు లేకుండా చూసుకోవాలని కోరారు. సెర్ప్ మరియు స్త్రీనిధి అధికారులు గ్రామాలలో రెవెన్యూ రికవరీ చట్టం పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీ , వివో ఏ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్ .జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది

### యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి -06:జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్హొఅనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని,హొమార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు.హొ ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లుహొతెలిపారు.యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం,హొజిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలోహొపేర్కొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి హార్టికల్చర్ ఆఫీసర్ :ఇమ్రాన



మెట్రో న్యూస్ :వడ్డేపల్లి మండలం జనవరి 6 మంగళవారం వడ్డేపల్లి మండలం వెంకటరామ్ నగర్ గ్రామంలో మంగళవారం గవర్నమెంట్ సబ్సిడీ కింద వచ్చిన టమోటా బాక్సులను వెంకట్రాం నగర్ ఉపసర్పంచ్ టి గీత తో కలిసి రైతులకు అందజేసిన జోగులాంబ గద్వాల జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ ఇమ్రాన. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ రైతులకు సంక్షమ పథకాలు అందించడంలో ముందు ఉంటుందని రైతులకు సబ్సిడీతో కూడిన చాలా పథకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులు కూరగాయలు ఆకుకూరలు పండించినప్పుడు తీసుళ్లడానికి రైతులు తరలించడానికి బాక్సులను తెచ్చుకోవాలంటే చాలా ధర అవుతున్నందువలన ప్రభుత్వం రైతులకు. సబ్సిడీ కింద బాక్సులను అందించడం జరిగింది రైతులు కూరగాయల సాగు చేసే అధిక దిగుబడులు పండించాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ టి గీత వార్డు మెంబర్లు సి శ్రీనివాసులు సి జయరాముడు /హార్టికల్చర్ ఆఫీసర్లు వెంకటరామ్ నగర్ గ్రామ రైతులు టి లక్ష్మన్న హెచ్ సత్యన్న ఈ ఆంజనేయ గౌడ్ సి నరసింహులు టి రమేష్ హెచ్ విజయ్ టి మధు టీ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

# చిందరవందరంగా ఉన్న ఓటర్ లిస్ట్‌ని వెంటనే సవరించాలి

**- లేదంటే మున్సిపల్ ఎన్నికలను బహిష్కరిస్తాం**

**- ఒక వార్డులో ఉంటూ ఇంకో వార్డులో ఓటు వేయడం సబబెనా...?? బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు**



**మెట్రోన్యూస్, ఇబ్రహీంపట్నం:** నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఓటర్ లిస్ట్ సరి చేయకుంటే రానున్న ఎన్నికలు బహిష్కరణ చేస్తామని పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా పై అఖిల పక్ష పార్టీలతో మున్సిపల్ కమిషనర్ సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో ఓటర్ల మార్పు చేర్పులు జరిగిన తప్పిద్దాలు సరిచేయాలనీ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగమ అధ్యక్షులు జెర్కొని రాజు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నంలోని 24 వార్డుల్లో ఒక వార్డు నివాసం ఉంటూ ఇంకో వార్డులో ఓటు వేయడం, ఒక వార్డులో ఉన్న ఒక ఇంట్లో ఉన్న ఐదు మంది ఓట్లల్లో మూడు వార్డులుగా విభజించి ఉండడంతో ఓటర్లు స్తంభ్రమాశ్చర్యాలకు గుర వుతున్నారని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ సతమతమై లబోది బోమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఓటర్ లిస్ట్ ను సవరించి ఏ వార్డులోని ఓటర్లను ఆ వార్డులో ఉండేటట్లు చూడాలని, ఒక క్రమపద్ధతిలో పొందుపరచాలని సభాముఖంగా కమిషనర్ను కోరారు. వెంటనే ఓటర్ లిస్టు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, లేదంటే పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు తెలుపుతామని, అవ సరమైతే మున్సిపల్ ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణు గోపాల్ రావు,సుల్తాన్, బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి. రాజ్ కుమార్, మాజీ కౌన్సిలర్ నీలం స్వేత,మంద సుధాకర్, ఆకుల సురేష్, కసరమోని మల్లేష్, శంకర్ నాయక్, కొంద్రు ప్రవీణ్,మడుపు గోపాల్, కొత్త గణేష్ గౌడ్,వార్డు అధ్యక్షులుసోప్పరికరుణాకర్,కర్నెఅరవింద్,కనుగులమహేష్,దయ చారి, శ్రవణ్, త్రిలోక్,మనిష్, మహేష్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్. గణేష్ నాయక్**



**పరిగి (మెట్రో న్యూస్):** మనది ప్రజాస్వామ్య దేశం ప్రజల కొరకు, ప్రజల చేత, ప్రజలే ఎన్నుకోవడం. ఈ వ్యవస్థలో మనకు ముందుగా గు ర్తుకు వచ్చేది ఓటు హక్కు అని ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి ఎన్. గణేష్ నాయక్ తెలిపారు. ప్రతి పౌరుడు సమాన హక్కులతో పాలకుల భగస్వామిగా ఉండే అవకాశాన్ని కల్పించే శక్తి ఈ ఓటు హక్కుకు మా త్రమే ఉంది. ఇది దేశ భవిష్యత్తును నిర్ణయించే పవిత్రమైన బాధ్యత కూడా. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం 18సంత్సరాలు నిండిన భారత పౌరులందరికి జాతి,కుల,మతం, లింగం,ఆర్థిక స్థితి వంటి దివక్ష లేకుండా ఓటు హక్కు వినియోగించు కోవాలని సూచించారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో గ్రామపంచాయితీ ఎన్నికలలో భాగంగా ఓటు హక్కు నిజావణీకల ప్రజా ప్రతినిధులను ఎన్నుకోనులో, పారదర్యక పాలన,గ్రామాల అభివృద్ధి మార్గం అవన్నీ ఓటు ద్వారానే మొదలవుతాయి. 1963లో 73వ రాజ్యాంగ సవరణ భారత గ్రామీణ పాలకుల ఒక చారిత్రక మలుపు తీసుకువచ్చింది. ఈ సవరణ ద్వారా గ్రామ పంచాయితీలను రాజ్యాంగబద్ధం చేయడంతో పాటు సర్పం అనే పదానికి అధికారాలు,బాధ్యతలు అప్పగించబడినాయి. ఓటు మన చేతిలో ఉన్న అత్యంత శక్తివంతం మైన సాధనం. ఒక బలమైన అభివృద్ధి చెందిన, అవినీతి లేని భారతదేశాన్ని నిర్మించాలంటే ప్రతి పౌరుడు తన ఓటును బాధ్యతగా వినియోగించుకోవాలి. మన ఓటు మన శక్తి అనే భావనతో ముందుకు వేయాలని అదేవిధంగా ఓటు వేయడం మన కర్తవ్యం ఈ దేశాన్ని అభివృద్ధి పథంలోకి మార్గదం మన బాధ్యత అని తెలియజేసారు.

## ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా గణేష్ నాయక్ నియామకం



**పరిగి (మెట్రో న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ( ఏబీవీపీ) శంషాబాద్‌లో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలో పరిగి పట్టణం అల్లాపూర్ తండాకు చెందిన నేనావత్ గణేష్ నాయక్ ఏబీవీపీ వికారాబాద్ జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో గణేష్ నాయక్ ఏబీవీపీ పల్లవి జూనియర్ కళాశాల అధ్యక్షులుగా, రెండవ సారిగా పరిగి నగర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు అప్పగించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. విద్య రంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని వికారాబాద్ జిల్లాలో విద్యార్థులకు ఎక్కడ సమస్యలు ఉన్నా అక్కడికి వెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని, వారికి అన్యాయం జరిగినా ప్రతిచోట అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు, స్థాయికి ఉన్నానంటే నాకు సహకరించినటువంటి పూర్వ కార్యకర్తలకు, విద్యార్థి సంఘ నాయకులకు పట్టణ పెద్దవాళ్లకు మా తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ యొక్క బాధ్యతలు ఇచ్చినటువంటి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ యొక్క బాధ్యతను స్వీకరిస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన వారిని ఉమ్ము చేయలేను అని వారు తెలిపారు, వికారాబాద్ జిల్లాలో ఏ విద్యారంగా సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు రాగలరని కోరారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన బండి



**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :**నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన సుమారు 2 లక్షల 78 వేల రూపాయల వి లువ చేసే చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మం గళవారం పంపిణీ చేశారు. మూసాపేట్ డివిజన్ కి చెందిన యు.సాయమ్మకు రూ.60 వేలు, ఈశ్వరమ్మ భూపతికి రూ.60 వేలు, అల్లాపూర్ డివిజన్ కి చెందిన అనంత్ రెడ్డికి రూ.60 వేలు, మూసాపేట్ డివిజన్ కి చెందిన మీడియా జర్నలిస్ట్ వి.సు జాతకు రూ.38 వేలు, ఫతేనగర్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్ కు రూ.60 వేల చెక్కులను శ్రీహేమదుర్గ భవన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ ఎం.లక్ష్మయ్య, విటల్ రెడ్డి, వరాహలస్వామి, నరసింహయాదవ్, తిరుపతయ్య, సోను, అస్లాం, రాజేందర్, మస్తాన్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్ధి కొరకు కృషి చేస్తా



**- బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సంగెం రాజు**

**మెట్రో న్యూస్, యాచారం:** బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలానికి చెందిన నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీం పట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత, బీసీ సమస్యల పరిష్కారం, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య, ప్రవీణ్ అభిలాష్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ అరోరాకు శుభాకాంక్షల వెల్లువ



**మెట్రో న్యూస్, కేపీహెచ్‌బీ కాలనీ :** కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరాను కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన సత్తిబాబు, సత్యనారాయణ ప్రభృతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సతీష్ అరోరా మాట్లాడుతూ, నియోజకవర్గం ప్రజల జీవితాల్లోకి నూతన సంవత్సరం సరికొత్త వెలుగులు తీసుకురావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## తిరిగి సొంతపార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**మెట్రోన్యూస్,మంచాల:** మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బద్దుల సాయి యాదవ్,లల్లు యాదవ్ మంచాల మండల అధ్యక్షులు చీరాల రమేష్ సమక్షంలో తిరిగి సొంత పార్టీయైన బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చీరాల రమేష్ మాట్లాడుతూ గడచిన కొద్ది కాలంలోనే కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు మాయమాటలు చెప్పి ఇందిరమ్మ ఇల్లుకు బిల్లు ఇప్పిస్తానని స్థానిక ఎమ్మెల్యే దగ్గరికి తీసుకుపోయి కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటని చీరల రమేష్ అన్నారు. మంచాలమండల ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్,రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల నాయకులు నూతనగంటి శేఖర్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాష, యువజన విభాగం మండల అధ్యక్షులువనపర్తిబద్రీనాథ్‌గుప్త,లింగంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు పరమేష్, ప్రధాన కార్యదర్శిఅశోక్, మాజీ ఉపసర్పంచ్ కసరమోని మహేందర్,అమరేందర్ రెడ్డి, రాజేష్,వార్డు సభ్యులు శివ, బిక్షపతి,ఎండి అనీస్, కాటి కృష్ణ, గడ్డం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గుర్రపు డెక్క తొలగించి దోమలను నియంత్రించాలి : అరుణ్ కుమార్




**మెట్రో న్యూస్, కూకట్‌పల్లి :** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువులో భారీగా పేరుకుపోయిన గుర్రపు డెక్కను వెంటనే తొలగించి దోమల బారి నుంచి ప్రజలకు విముక్తి కలిగిం చాలని కోరుతూ 123 డివిజన్ బీజేపీ అధ్యక్షులు జి.అరుణ్ కుమార్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అం దజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ, అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క పేరుకుపోవడం వల్ల దోమలు బా రీగా వృద్ధి చెంది పరిసర ప్రాంతాల ప్రజలు జ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రపు డెక్కను వెం టనే తొలగించి దోమలను నియంత్రించి సమస్యను పరి ష్కరించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్ర మం లో సీనియర్ నాయకులు సీతారామరాజు, కృష్ణంరాజు, శే షయ్య, శివకృష్ణ సంగని, బాబు, సైదమ్మ, రామలింగేశ్వర్రావు, నర్సింగ్, సిద్ధి నర్సింగ్, చందు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి

- **కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ**
- **మండలంలో పాత గ్రామ శాఖ అధ్యక్షులే కొనసాగింపు**
- **ఇష్ట అనుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు**




**మెట్రోన్యూస్,యాచారం:** మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ....జిల్లా కమిటీ మండల కమిటీ ఎన్నికలు పూర్తయ్యే వరకు యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో పాత అధ్యక్ష కార్యదర్శులే కొనసాగుతారని అన్నారు. రాబోయే జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ బీఫామ్ ఇచ్చిన అభ్యర్థులకు పార్టీ కార్యకర్తలు అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో చాలామంది కార్యకర్తలు ఇతర పార్టీ సర్పంచి అభ్యర్థులకు సపోర్ట్ చేసి గెలిపించండం జరిగింది. ఆ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండు మూడు భాగాలుగా విడిపోవడం జరిగింది. వారి మధ్యన మనస్పర్ధలు ఏర్పడి గ్రామ శాఖ కార్యవర్గంపై మనస్పర్ధలతో అధ్యక్ష కార్యదర్శులు చేంజ్ చేయాలన్న ఆలోచన సరైన పద్ధతి కాదన్నారు. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఇకనుండి పార్టీ కండువా కప్పుకున్న పార్టీ పని చేయాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ బీఫామ్ ఇచ్చిన వ్యక్తుల గెలుపు కోసం పాటుపడుతూ క్రమశిక్షణతో పనిచేయాలని కోరారు. మొండి గౌరెల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షున్ని మండల అధ్యక్షులు తెలవకుండా ఎలా గ్రామ కమిటీ వేశారని ప్రశ్నించారు. అలాగే మొండి గౌరెల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా సంఘం శ్రీనును ఎన్నుకోవడం మండల అధ్యక్షులు తెలవకుండా ఎలా గ్రామ కమిటీ వేశారని ప్రశ్నించారు. మండల కమిటీ,జిల్లా కమిటీ ఆ ఎన్నిక చెర్లదని తెలిపారు. కొత్త కమిటీలు ఏర్పాటు చేసేంతవరకు మండలంలోని అన్ని గ్రామాలలో పాత కమిటీలు కొనసాగుతాయన్నారు. ఎవరైనా మండలంలో పార్టీ అధిష్టానానికి తెలియకుండా ఎలాంటి కమిటీలు వేసిన వాటిని రద్దు చేయడంతో పాటు ఎన్నికకు సహకరించిన వారిపై క్రమశిక్షణ చర్యలతో పాటు పార్టీ నుండి సస్పెండ్ చేయడం కార్యక్రమం తీసుకుంటామని అన్నారు. ఇకనుంచి మండలంలోని ప్రతి ఒక్కరు మండల పార్టీ కార్యవర్గం జిల్లా పార్టీ కార్యవర్గం ఆధీనంలోనే ప్రతి ఒక్కరు పని చేయాలని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అందరూ పాటించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తిరుమలేష్,నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ముసాయిదా

# ఓటర్ల జాబితా పై అభ్యంతరాలను పరిశీలిస్తాం.

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ బ్యూరో, మెట్రో న్యూస్ మున్సిపల్ వార్డుల వారీగా ఈనెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నింటిని క్షణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితా పై 825 అభ్యంతరాలు వచ్చాయని, ముఖ్యంగా ఒక వార్డులో ఉన్న ఓటర్లు మరో వార్డులో రావడం, కుటుంబ సభ్యులకు వేరువేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు రావడం, ఒక కాలనీ ఓటర్లు రెండు మూడు పోలింగ్ కేంద్రాలలో ఉండడం వంటి వాటిపై ఎక్కువగా అభ్యంతరాలు వచ్చినట్లు తెలిపారు. వార్డువారిగా ప్రచురించిన ఓటరు జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పునః పరిశీలన చేస్తున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అయన తెలియజేశారు. వీటన్నిటిని ఈ నెల 9 లోపు పరిశీలించి 10న తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని,అంతలోపు ఇంకా ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 ఆధారంగా ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వాటిని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీని ద్వారానే తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని వెల్లడించారు. ఏలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించి మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. అంతకుముందు స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపుకలెక్టర్ వై.అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 1న మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, అభ్యంతరాల స్వీకరణకై మున్సిపాలిటీలలో హెల్ప్ డెస్క్ తో పాటు, కంప్యూటర్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యంతరాలు స్వీకరించడం జరిగిందని తెలిపారు . వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రకటించే ముందే వార్డు హద్దులను నిర్ణయించాలని, కొత్తగా ఇంటి నంబర్లు వచ్చిన చోట ఓటరు జాబితాలో టాలీ కావడం లేదని, ఒక ఇంట్లో ఓట్లు వేరే వేరే వార్డులకు వెళ్లడం జరిగిందని, అలాగే డబుల్ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని, మున్సిపల్ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని,ముసాయిదా జాబితా ముందే అన్ని రాజకీయ పార్టీలకు ఇవ్వాలని, అద్దె ఇళ్లల్లో ఉన్న వారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, అలాంటివి తొలగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 800 ఓట్లకు మించి ఎక్కువ ఓటర్లు ఉన్నచోట్ల అదే లొకాలిటీలో మరో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్టోబర్ 1, 2025 ఆధారంగా బిఎల్ఓ ల ద్వారా ఫామ్ 7,8 లో తీసుకున్న వివరాల ఆధారంగా ఓటర్ల అప్ డేషన్ ఉంటుందని తెలిపారు. నేషనల్ కాంగ్రెస్ నుండి నర్సింహారావు, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య ,బిజెపి నుండి లింగస్వామి, ఎం ఐఎం నుండి మహమ్మద్ రజియుద్దిన్, టిడిపి నుండి రాజశేఖర్ రెడ్డి లు మాట్లాడారు.ఈ సమావేశంలో సిపిఎం నుండి నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు హాజరయ్యారు.

## టి యు జేపీసీ మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం

### ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాడుగు శ్రీధర్



మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం, సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పాడుగు శ్రీధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిక మ్యానిఫెస్టో ప్రకటించి , అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఆచరణలో జాప్యం చేస్తూ, నేటికీ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి, సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు, ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఘనపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు. ఆరాధ్య ఫౌండేషన్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి , సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్,_, సయ్యద్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్, దువ్వ గిరి, ధరావత్ శంకర్, ఆరే శేఖర్ రెడ్డి, బద్రి గౌడ్, సిరివెళ్ల శ్రీనివాస్, బుర్రి శరత్, యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

### ట్రస్మా ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసో త్సవాలు 2026




వలిగొండ మెట్రోన్యూస్: వలిగొండ మండల కేంద్రంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో వెహికల్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత నియమ నిబంధనలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. మంగళవారం ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రములోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో పవిత్ర ఆత్మ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుండి మ్యూజిషియన్ రామకృష్ణ కళ్ళకు గంతలు కట్టుకొని వాహనాన్ని నడిపి గుడ్డిగా ఎవరు వాహనాలను నడపరాదని సందేశాన్ని ప్రజల్లోకి తీసుళ్లారు. అనంతరం అవగాహన సమావేశంలో హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు క్రాస్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పిల్లల తల్లిదండ్రులు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగించాలి ఎందుకు ఉపయోగించాలో కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు ఉపయోగాలను వెల్లడించారు. ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువకులే ఉన్నారని ఆయన అన్నారు. తెలంగాణలో రోజుకు 20 రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రమాదాల బారిన పడకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత్ రెడ్డి, వెల్వర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మ, కొండూరు బాలరాజ్ గౌడ్ గుర్నాథ్ పల్లి మల్లేశం,మల్లం వెంకటేశం,గాయత్రి ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపల్ అనురాధ, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రై సున్నిస్సా బేగం, వ్యాయామ ఉపాధ్యాయులు స్వామిరాజ్ జయరాణి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి టిఆర్పీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతిపత్రం అందజేత

మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగావట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం అత్యంత కీలకమని తెలిపారు.బీసీ వర్గాలకు న్యాయం జరగాలంటే, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయడమే ఏకైక మార్గమని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, బీసీ సబ్ ప్లాన్ అమలు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్ అక్బర్, సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, ఉపాధ్యక్షురాలు కవిత, పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు బొల్లె సైదులు, కరుణాకర్, మహేష్, శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నేడే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

మెట్రో న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:సుధా బ్యాంక్ ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని త్రివేణి గార్డెన్ ఫంక్షన్ హాల్ బుధవారం జరగనున్నాయని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి సన్మాన గ్రహీతగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ హాజరవుతున్నారని, ప్రముఖ పాత్రికేయులు రచయిత పులగం చిన్నారాయణ విశిష్ట అతిథిగా సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగే ఈ ఆరాధన ఉత్సవాలు బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ బ్రోచర్ ఆవిష్కరించి మాట్లాడారు. సుధా బ్యాంకులో జరిగిన సన్నాహక సమావేశంలో పుర ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, బ్యాంక్ వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మిన్నా రామకృష్ణ, అప్పం శ్రీనివాస్ ,పటేల్ నరసింహారెడ్డి ఏపూరి శ్రవణ్ కుమార్ బోనగిరి భాస్కర్ బొలిశెట్టి మధు తోట శ్యాం ప్రసాద్ ఇరిగి కోటేశ్వరి తదితర ప్రముఖులు పాల్గొని ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలలో ప్రముఖ కళాకారులచే నృత్య కార్యక్రమాలు శాస్త్రీయ సంగీతక చర్యలు నిర్వహించబడతాతని తెలిపారు.

### ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



తంగళ్ళపల్లి, మెట్రో న్యూస్ :వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు, ఆవరణలో పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు

## క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఓటరు జాబితాను రూపొందించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




మెట్రో న్యూస్, సూర్యాపేట జిల్లా ప్రతినిధి: మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటర్ జాబితా పై స్వీకరించిన పిర్యాదులను క్షేత్ర స్థాయి లో పర్యటిస్తూ పరిష్కరించి ఓటర్ జాబితా రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ లో మంగళవారం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి జనవరి 1 న వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఇప్పటికే సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించామని ,వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీలలో వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా, ఓటర్ జాబితాలో వార్డుల విభజన, మ్యాపింగ్ లాంటివి వార్డ్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అస్కారం ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించటం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సక్రమంగా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఏ.ఎస్.డి (ఆబ్సెంట్, షిఫ్టింగ్, డెత్)జాబితాను తర్వాత అందజేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి జే పి ప్రతినిధి చల్లమల నరసింహ,హబీద్,బి ఆర్ ఎస్ ప్రతినిధిలవ కుశ, సత్యనారాయణ, సి పి ఎం ప్రతినిది గోపి సూర్యాపేట మున్సిపాల్టీ జాబితా పై అలాగే సైదా నాయక్ హుజూర్నగర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ జాబితా పై పలు అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కరించాలని కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశానికి బి జే పి నుండి హబీద్, సి హెచ్ నరసింహ,కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరావు, సి పి ఐ నుండి బి వెంకటేశ్వర్లు,బి ఎస్ పి నుండి రాంబాబు,బి ఆర్ ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, లవకుశ,,సి పి ఎం నుండి కోట గోపి, వై ఎస్ ఆర్ సి పి నుండి దేగల రమేష్ , హుజూర్నగర్ నుండి గెల్లి రవి, సైదా నాయక్ మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రమాదేవి,శ్రీనివాస్ రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సి సెక్షన్ సూపరింటెంట్ సంతోష్ కుమార్, డి టి వేణు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### నేలమర్రి గ్రామానికి బాస్ సౌకర్యం కల్పించాలి... బచ్చలికూరి సురేందర్



మెట్రో న్యూస్, (జనవరి 06) మునగాల:నేలమర్రి గ్రామానికి బాస్ సౌకర్యం కల్పించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బచ్చలికూరి సురేందర్ అన్నారు.మండల పరిధిలో నేలమర్రి గ్రామానికి బస్ సర్వీసులను పునరుద్ధరించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బచ్చలికూర సురేందర్ ఓ ప్రకటనలో కొరారు. గతంలో నేలమరి గ్రామానికి కోదాడ నుండి మునగాల తాడువాయి వెంకట్రాంపురం మీదుగా బస్ సర్వీసులు నడిచేవి కానీ వాటిని గత కొంత కాలంగా నిలిపివేయడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ముఖ్యంగా పై చదువుల కోసం పట్టణాలకు వెళ్లే వారికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు.కోదాడ ఎమ్మెల్యే యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి చొరవతో ప్రయాణికులు , ప్రజల, విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేశారు.

## యూరియా సరఫరా..

## పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



మిర్యాలగూడ, మెట్రో న్యూస్యూరియా సరఫరా పంటల సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఉన్న తుంగపహాడ్ మార్క్ఫెడ్ వేర్ హౌసింగ్ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ యూరియా నిల్వలు, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్ ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎరువుల దుకాణంలో ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. ఎరువుల విక్రయాలు ఆన్లైన్లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్లైన్లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుళ్తానని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్ తో రబీ వ్యవసాయ ప్రణాళికపై సమీక్షంచారు. కాగా ఈ రబి సీజన్ కు సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు 35,000 మెట్రిక్ టన్నులు విక్రయించడం జరిగిందని, గోదాంలో 10,000 మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా, డీలర్ల వద్ద మరో 3,000 మెట్రిక్ టన్నుల యూరియా ఉందని తెలిపారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల బుకింగ్ యాప్ పై కలెక్టర్ ఆరా తీశారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.శ్రవణ్ కుమార్, మార్క్ ఫెడ్ అధికారి వీరస్వామి, ఇంచార్జి మిర్యాలగూడ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.సైదానాయక్ శ్రీ ఉన్నారు.

## ఏపీపీగా డివిఎస్ మూర్తి నియామకం



పెద్దపల్లి,జనవరి 06:(మెట్రో న్యూస్)పెద్దపల్లి జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాది దూడం వెంకట సాంబ మూర్తిని పెద్దపల్లి సీనియర్ సివిల్ మరియు అసిస్టెంట్ సెషన్స్ కోర్టుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. నియామక ప్రక్రియ పూర్తయిన అనంతరం,మంగళవారం ఆయన తన నూతన బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. ఇకపై ఆయన కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదిస్తూ,ముఖ్యంగా పోలీసులకు సంబంధించిన క్రిమినల్ కేసులను పర్యవేక్షించి,వాదించనున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావులకు డి.వి.ఎస్. మూర్తి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య గౌడ్,నూగిళ్ల మల్లయ్యలకు,పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్ మరియు ఇతర బార్ సభ్యులకు,తోటి న్యాయవాదులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘ అనుభవం కలిగిన డి.వి.ఎస్.మూర్తి నియామకంపై న్యాయవాద వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

### నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్రో న్యూస్, శ్రీరాంపూర్. శ్రీరాంపూర్ మండల జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మొట్లపల్లి పాఠశాలల నందు నూతన సంవత్సర డిటిఎఫ్ డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ తుల మనోహర్రావు, వార్డు సభ్యులు గాదర్లమొండయ్య ,మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్, డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు బి మహేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, శ్రీరాంపూర్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, మొట్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీధర్ గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

# విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- వెనుకబడిన విద్యార్థులకు అండగా నిలవాలి-కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మెట్రో న్యూస్ పెద్దపల్లి బ్యూరో.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులు, పాఠశాలలను తనిఖీ చేశారు. పాఠశాలల తనిఖీ – విద్యా ప్రమాణాల పరిశీలనరామగిరి మండలం చందనపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలతో పాటు, రత్నాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలని, విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు 'యూడైస్' (ఖణ×ూజు) పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిశీలనఅనంతరం రత్నాపూర్ గ్రామంలోని రాంనగర్, లక్ష్మీనగర్ ఆర్ అండ్ ఆర్ (పునరావాస) కాలనీలను కలెక్టర్ పరిశీలించారు. కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, అక్కడి పరిస్థితులపై అధికారులకు పలు సూచనలు చేశారు. రెండు నెలల్లో తహసీల్దార్ ఆఫీస్ సిద్ధం కావాలి కమాన్‌పూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై ఆరా తీస్తూ.. రాబోయే రెండు నెలల్లోగా నిర్మాణం పూర్తి చేసి, కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో శైలజారాణి, మంథని పంచాయతీరాజ్ డీఈ పి.ఆర్. అప్పలనాయుడు, ఏఈలు వరలక్ష్మి, జగదీష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీచర్స్ యూనియన్ టి టి యుముత్తారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం





ముత్తారం మెట్రో న్యూస్తెలంగాణ టీచర్స్ యూనియన్ టి టి యు ముత్తారం మండల అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల కాజిపల్లిలో విధులు నిర్వహిస్తున్న వి. అనిల్ కుమార్ న్, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమికోన్నత పాఠశాల సీతంపేటలో విధులు నిర్వహిస్తున్న ఫిలిప్ ప్రసాద్,న్ ఉపాధ్యక్షులు గా ప్రాథమిక పాఠశాల జిల్లెల్లపల్లి లో పనిచేస్తున్న తిరుపతి,నీ మహిళా ఉపాధ్యక్షురాలిగా గా ప్రియాంక న్ నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కుల్ల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మన్సూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళం బలంగా వినిపించే విధంగా తెలంగాణ టీచర్స్ యూనియన్‌ను ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, అలాగే విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే తమ నియామకానికి సహకరించిన జిల్లా, మండల సంఘం నాయకులకు, ఉపాధ్యాయ మిత్రులకు అనిల్ కుమార్, ఫిలిప్ ప్రసాద్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

**- ఘనంగా ప్రారంభమైన న్యాయవాదుల క్రీడా, సాంస్కృతిక పోటీలు**

**- ప్రారంభించిన అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు**



మెట్రో న్యూస్ గోదావరిఖని.. వృత్తిగత జీవితంలో నిరంతరం పని ఒత్తిడితో ఉండే న్యాయవాదులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావు అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా, సాంస్కృతిక పోటీలను మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దివంగత న్యాయవాది స్మారకార్థం..స్థానిక కోర్టు ఆవరణలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట్ సచిన్ రెడ్డి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి దుర్వ వెంకటేష్‌లతో కలిసి ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీలను దివంగత న్యాయవాది గోషిక ప్రకాష్ స్మారకార్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. న్యాయవాదులు తమ బిజీ షెడ్యూల్ కారణంగా ఒత్తిడికి గురవుతుంటారని, ఆటల ద్వారా ఆ ఒత్తిడిని జయించి ఉల్లాసంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు దేశెట్టి అంజయ్య, క్రీడా–సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, సంయుక్త కార్యదర్శి ముచ్చకుర్తి కుమార్, కోశాధికారి ఉమర్, గ్రంథలయ కార్యదర్శి పేర్క మనోహర్ పాల్గొన్నారు. అలాగే కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, శోభారాణి, శ్రీధర్, గాదె శ్రీలత, సభ, తబస్సుమ్, సీనియర్ న్యాయవాది చందాల శైలజ, గవర్నమెంట్ ప్లీడర్ శాంతన్ కుమార్, గొర్రె రమేష్, గుర్రాల రాజేందర్, ఇరుగురాళ్ల మహేందర్, ఇరుగురాళ్ల సంతోష్ తదితర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను అనుసరించాలి

**వైభవంగా ఆల్ఫోర్స్ లో సంక్రాంతి సంబరాలు**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



మెట్రో న్యూస్ సుల్తానాబాద్, జనవరి 6.. భారతదేశంలో పురాతన కాలం నుంచి వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ ఆదరించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకల్లో భాగంగా మంగళవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ఐక్యతకు చిహ్నంగా మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల ఇండ్లలో సంతోషం వెల్లివిరియాల అని ఆకాంక్షంచారు కనుమరుగవుతున్న పండుగలను పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ప్రతి పండగల యొక్క విశిష్టతను తెలియజేస్తూ పూర్వ వైభవాన్ని తెస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, తుపాకి రాముని మాటలతో పాటు, ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగిమంటలు, గాలిపటాలు, పిండివంటలు, పల్లెటూరి వాతావరణం ఎంతో ఆకర్షణగా నిలిచింది. భోగిమంటల చుట్టూ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కుల మతాలకు అతీతంగా జరుపుకునే సంక్రాంతి సంబరాలను అద్భుతంగా తీర్చిదిద్దిన అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు

## సర్పంచ్ వెంకటేష్ ను సన్మానించిన అడ్వకేట్ సుకుమార్



వేములవాడ, జనవరి 06 (మెట్రో న్యూస్) : రత్నంపేట గ్రామ సర్పంచ్ కౌడగాని వెంకటేష్ ను అడ్వకేట్ సుకుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామ సర్పంచ్ గా బారి మెజారిటీ తో ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ దయ్యాల సుకుమార్, స్తంభంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు అక్కినపల్లి ఉపేందర్ లు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యులు గడ్డి కమలాకర్, వారి మిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేసారు.

### ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా -బోలగం ఫనికిషోర్



ముస్తాబాద్, జనవరి06(మెట్రో న్యూస్):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణలో ఈ నెల 3,4,5 తేదీలలో జరిగిన 44వ రాష్ట్ర మహాసభలలోని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ బోలగం ఫనికిషోర్ నియమించారు. గతంలో ముస్తాబాద్ నగర కార్యదర్శి మరియు సిరిసిల్ల జిల్లా ఎస్ఎఫ్ డి కన్వీనర్ గా అనేక విద్యారంగ సమస్యల పైన ఉద్యమలు చేసాడు. ఈ సందర్భంగా ఫనికిషోర్ కి పలువురు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఫనికిషోర్ మాట్లాడుతూ తనపైన నమ్మకం తో తనని నియమించిన పెద్దలకు ధన్యవాదములు తెలిపారు. అదే విదంగా విద్యార్థులందరిని జాతీయ భావం వైపు నడిపిస్తానని విద్యారంగా సమస్యలతో పాటుగా స్థానిక సమస్యలపైన పోరాటం చేస్తానని అన్నారు.

# హెూం గార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

**హెూం గార్డ్ దేవయ్య అంతః క్రియలలో పాల్గొని,పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు**

**జిల్లా పోలీస్ శాఖలో 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య మరణం తీరనిలోటు.**



తంగళ్ళపల్లి మెట్రో న్యూస్ : దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని,26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరనిలోటని జిల్లా ఎస్పీ తెలియజేశారు. సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంతః క్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది. స్వర్గస్తులైన దేవయ్యకు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు. పోలీసు వ్యవస్థకు హెూం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జనవరి 10 వ తారీఖు వరకు అభ్యంతరాల స్వీకరణ

**మున్సిపల్ ఎన్నికలపై పొలిటికల్ పార్టీలతో సమీక్షలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 06 (మెట్రో న్యూస్) : జనవరి 10 వ తారీఖు వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధీలలో ప్రకటించిన ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీ మున్సిపల్ ఎన్నికల రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మూసాయిదా ఓటర్ల జాబితాలో వచ్చిన అభ్యంతరాలను, మరియు పొలిటికల్ పార్టీ నాయకులు లేవనెత్తిన అంశాలను క్షత్ర స్థాయిలో పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే జనవరి 10 వ తేది లోపు వ్రాత పూర్వకంగా తెలపాలని కోరారు. ప్రధానంగా ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు వేరువేరు వార్డుల్లో ఉండటం, విలీన గ్రామాల్లోని వారందరినీ ఒకే వార్డులో ఉంచకపోవడం, పట్టణంలో ఒకే ప్రాంతానికి చెందిన వారిని రెండు, అంతకంటే ఎక్కువ వార్డుల్లోకి మార్చడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. వీటిపై మున్సిపల్ కమిషనర్ లు క్షత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, పొలిటికల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్ గా సందనవేణి ఓమేష్.



మెట్రో న్యూస్/ ఎలిగేడు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్ గా సందనవేణి ఓమేష్ ఎన్నికయ్యారు. శంషాబాద్ లో 3,4,5, తేదీల్లో ఘనంగా నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభల్లో ఈ నియామకం జరిగింది. రాష్ట్ర మహాసభలలో రావుల కృష్ణ రాష్ట్ర అధ్యక్షులుగా, మాచర్ల రాంబాబు రాష్ట్ర కార్యదర్శులుగా ఎన్నికైన అనంతరం, నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన సందనవేణి ఓమేష్ ని రాష్ట్ర అధ్యక్షుడు రావుల కృష్ణ స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్ గా ప్రకటించారు. గతంలో నిర్వహించిన బాధ్యతలు కళాశాల కార్యదర్శిగా పెద్దపల్లి నగర,సంయుక్త కార్యదర్శి జోనల్ ఇన్చార్జిగా ఎలిగేడు మండల సంపర్క కేంద్ర కన్వీనర్ ,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ ,జిల్లా ఎస్ ఎఫ్ ఎస్, కన్వీనర్ , రాష్ట్ర కోకన్వీనర్ గా సందనవేణి ఓమేష్ బాధ్యతలు నిర్వహించారు. స్టూడెంట్ ఫర్ సేవా రాష్ట్ర కన్వీనర్ గా తన నియామకానికి సహకరించిన ఏబీవీపీ రాష్ట్ర శాఖకు, కరీంనగర్ విభాగ్ పెద్దలకు, ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సందనవేణి ఓమేష్ మాట్లాడుతూ, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల్లో జాతీయ భావజాల విస్తరణకు తన సమయాన్ని కేటాయించి విద్యార్థులను జాతీయవాదు లుగా తీర్చిదిద్దుతానని అన్నారు. సందనవేణి ఓమేష్ నియామకం పట్ల రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతుండగా,పెద్దపల్లి జిల్లాలోని ప్రముఖులు, పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన పురోగతి సాధించాలి

**-కలెక్టర్ ఇలా త్రిపాఠి**







నిజామాబాద్, జనవరి 06 ( మెట్రోన్యూస్) ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎస్.ఐ.ఆర్ అమలు తీరు, ముసాయిదా ఓటరు జాబితాపై కలెక్టర్ మంగళవారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా ఎస్.ఐ.ఆర్ అమలును పరిశీలిస్తూ, పనితీరులో వెనుకంజలో ఉన్న ఏ.ఈ.ఆర్.ఓలు, బీ.ఎల్.ఓ సూపర్వైజర్లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, అర్బన్ సెగ్మెంట్ పరిధిలోని 301 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్.ఐ.ఆర్ అమలులో స్పష్టమైన ప్రగతి సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక అమలులో అర్బన్ సెగ్మెంట్ వెనుకంజలో ఉందని, ఈ పరిస్థితిలో మార్పు తేవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్ ను పక్కాగా జరిపించాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలులో పురోగతిపై తాను వారాంతంలో మళ్ళీ సమీక్ష నిర్వహిస్తానని అన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదని, ఒత్తిళ్ళు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి పారదర్శకంగా జాబితా ఉండాలన్నారు. ఓటరు జాబితాపై ఏవైనా ఫిర్యాదులు వస్తే సంబంధిత బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లను బాధ్యులుగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఓటరు జాబితాను ఏ.ఈ.ఆర్.ఓలు, ఈ.ఆర్.ఓలు కనీసం 5 శాతం మేరకైనా ర్యాండమ్ గా చెక్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, క్షేత్రస్థాయిలో నిశిత పరిశీలన జరపాలని కలెక్టర్ హితవు పలికారు. సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ పరిశీలించిన జిల్లా ఎస్పీ

**సీసీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఈ-చాలన్ విధింపు**

**నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**

**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం అవసరం**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి, జనవరి 6 (మెట్రో న్యూస్):-కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్‌ను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మంగళవారం సందర్శించి, సిబ్బంది ద్వారా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై ఏ విధంగా ఈ-చాలన్లు విధిస్తున్నారో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో నేరాల నియంత్రణ కోసం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలన్నింటిని జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. ఈ కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిని గుర్తించి, ఈ-చాలన్ల ద్వారా జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలోనే కాకుండా నిందితుల గుర్తింపులో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా, నంబర్ ప్లేట్ సక్రమంగా లేకుండా, నంబర్ ట్యాంపరింగ్ చేసిన లేదా నంబర్ తుడిపివేసిన వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, పట్టుబడిన వాహనాలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు, క్షతగాత్రుల సంఖ్యను తగ్గించే చర్యల్లో భాగంగా ఉన్నత న్యాయస్థానాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జాతీయ రహదారి ఎన్ హెచ్- 44 (బిక్కనూర్ నుంచి దగ్గి అటవీ ప్రాంతం ఉ కామారెడ్డి జిల్లా పరిధిలో) వేగ పరిమితిని 80 కిలోమీటర్లుగా నిర్ణయించినట్లు తెలిపారు. పరిమితికి మించి వేగంగా వాహనాలు నడిపితే తప్పనిసరిగా జరిమానాలు విధించబడతాయని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి వాహనదారుడు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ, వేగ పరిమితిని మించకుండా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు. ఇలా చేయడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారమవుతామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

**యువత రక్తదానానికి ముందుకు రావాలి**

**సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి**




ఎల్లారెడ్డి, జనవరి 6 (మెట్రో న్యూస్):-స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మంగళవారం ఆవిష్కరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ, యువత రక్తదానానికి ముందుకు రావాలని తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని దాని కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఎక్కువ సంఖ్యలో వచ్చి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఇప్పటికీ రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని రక్తదానం చేసే వారికి ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేలు తెలియజేశారని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం ఈ నెల 12వ తేదీ సోమవారం లక్ష్మిదేవి గార్డెన్స్, నిజాంసాగర్ రోడ్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సమీవుల్లా ఖాన్ లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పైన జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం



బాన్సువాడ జనవరి 06 మెట్రో న్యూస్ కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి కి కింది ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్షులు బూనేకర్ సంతోష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ లు ఉపాధ్యాయుల సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. వీరితో పాటు పూర్వ బాధ్యులు రాఘవ రెడ్డి, ఇతర జిల్లా బాధ్యులు మండల బాధ్యులు రాజశేఖర్, పవన్ భాస్కర్,ప్రవీణ్, రాజకుమార్, మధు,శివరాజ్ , శశిధర్ తదితరులు పాల్గొనీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

1) వేసవి సెలవులలో వృత్యంతర శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఈ ఎల్ ఎస్ మంజూరు చేయుట

2) గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శిక్షణ పొంది ఏకగ్రీవ ఎన్నికల వల్ల విధులు నిర్వర్తించలేకపోయిన ఉపాధ్యాయులకు శిక్షణబత్యం ఇవ్వాలి

3) గ్రామపంచాయతీ రెండవ విడత ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సి సి ఎల్ స్ మంజూరు చేయుట

4) టెట్ పరీక్షకు హాజరవుతున్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలన్న తదితర అంశాలపై జిల్లా అధికారికి వినతి పత్రం సమర్పించారు.

## దొంగ ఓట్ల ను తొలగించి అర్హులకే ఓటు హక్కు కల్పించాలని బిజెపి ధర్నా





బాన్సువాడ జనవరి 06 మెట్రో న్యూస్ బాన్సువాడ మున్సిపల్ పరిధిలో అన్ని వార్డుల్లో ఉన్న దొంగ ఓట్లను తొలగించి, పట్టణంలో నివాసం ఉన్న వారికే ఓటు హక్కు కల్పించాలని కోరుతూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో అధికార పార్టీకి చెందిన నాయకులు తమకు అనుకూలంగా ఉండేందుకు వార్డులలో ఒక వర్గానికి చెందిన ఓట్లను చేర్చడం ఎంతవరకు సమంజసమని, 9వ వార్డులోని ఓట్లను ఒకటో వార్డులోకి, ఆరో వార్డులో ఏకంగా 400 ఓట్లు పెరగడం ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా నడపాల్సి ఉన్నప్పటికీ అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఓట్లు వేసిన వారు సైతం మున్సిపాలిటీలో ఓట్లు వేసేందుకు ఓటర్లుగా నమోదు కావడం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు బాన్సువాడ మున్సిపాలిటీ ఓటర్ల జాబితాలో జరుగుతున్న అవకతవకలపై ఎన్నికల అధికారులు సమగ్ర సర్వే చేపట్టిన తర్వాతే మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలని బాన్సువాడ సబ్ కలక్టర్ కిరణ్మయికి మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చీదరసాలు బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాజీ ఉపాధ్యక్షులు లక్ష్మనారాయణ మాజీ ఎంపిటిసి దాకాయ్య బిజెపి కౌన్సిలింగ్ నెంబర్ ప్రసాద్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ రామకృష్ణ అనిల్ శివశంకర్. నసురాబాద్ మండల అధ్యక్షులు హనుమాన్లు బీర్కూర్ మండల అధ్యక్షులు సాయి కిరణ్ బిజెపి నాయకులు చీకట్ల రాజు పాశం భాస్కర్ రెడ్డి కొండని గంగారం తోటశంకర్ శ్రీకాంత్ రాజాసింగ్ సాయిబాబా శ్యామ్. తదితరులు పాల్గొన్నారు

## న్యాయం కోసం మహిళా పోరాటం




ఆర్మూర్, జనవరి 06 ( మెట్రో న్యూస్ )20 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకుని 19 ఏళ్ల కూతురు,14 ఏళ్ల కొడుకు ను వదిలేసి తన భర్త తనను వదిలేసి వేరే మహిళతో వెళ్లిపోయాడని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆర్మూర్ కు చెందిన కాశి పాక మధులత ఆవేదన వ్యక్తం చేస్తూ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. 10 సంవత్సరాలుగా తన భర్త వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని మానసికంగా శారీరకంగా తనను వేధింపులకు గురి చేస్తూ భౌతిక దాడికి పాల్పడడం జరిగిందని, ఇదే విషయమై గతంలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన, తన భర్త మారడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంటికొచ్చి గొడవ పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని తన భర్త వలన తనకు ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. విడాకులు తీసుకోకుండా ఇంకొకరినీ పెళ్లి చేసుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ప్రజా సంఘాలు,కుల సంఘాలు మద్దతు ప్రకటించి న్యాయం చేయాలని కోరారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే 'చింతా'

'మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను మంగళవారం సంగారెడ్డి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాయి బ్రాహ్మణులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. నాయి బ్రాహ్మణులు తెలియని వారు ఉండరని, వారి వృత్తి పరంగా వారిని గౌరవించే వారు ఉండరన్నారు. జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి పూర్తి మద్దతు సహకారం ఉంటుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తీరు ఏవిధంగా ఉందో మనం అందరం చేస్తున్నామని, అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలన పోవాలని బీఆర్ఎస్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని పూర్తి విశ్వసం ఉందన్నారు. వృత్తి పరంగా లేవనేత్తిన అంశాలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకాశావేణి, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, పట్టణ అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, సహాయ కార్యదర్శి మురహరి, సలహాదారుడు పెంటయ్య, రవి, కోశాధికారి స్వాగత్ ప్రభు, హనుమంతు, యువత అధ్యక్షుడు చరణ్, సురేష్ మామిళ్ళ రమేష్, ఉద్యోగ సంఘాల నాయకులు





కిష్టయ్య, రాజారాం, సుకుమార్, సుధామణి, మల్లేశ్వరి, యువత అధ్యక్షుడు మారేపల్లి నర్సింలు, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు, వీరన్న, సత్యం, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచును సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం



మెట్రో న్యూస్ రాయికోడ్:ఇటీవలే స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన రాయికోడ్ గ్రామ సర్పంచిగా బాలమోల రాధాతుకారంను మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు అందరూ సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు నూతన సర్పంచిని ఉద్దేశించి మాట్లాడారు. ముమ్మందు పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈసందర్భంగా సర్పంచ్ రాధ తుకారం మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి దిశగా సహకారం అందిస్తానని,పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలనుఅబశ్రీశ్రీ,వసతులను సమకూర్చి పాఠశాలలను తీర్చిదిద్దుతానని,పాఠశాలకు కావాల్సిన సీస్మీ మెరాలను అందజేశారు. ముమ్మందు ఇంకా పాఠశాల కావాల్సిన సౌకర్యాలను తీరుస్తానని, తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి టీ. మాణయ్య,సర్పంచ్ బలమోల రాధాతుకారం, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, సల్మా,తులసి,శోభ,శ్రావణి,సిఆర్పిలు రాజు,దత్తు పాల్గొన్నారు.

## ఏ ఐ ఎస్ ఎస్ డి క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



మెట్రో న్యూస్ హత్నూరఆల్ ఇండియా సమత సైనిక్ దల్ 2026 క్యాలెండర్ మంగళవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ చైర్మన్ భక్తి వెంకటయ్య చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వీయ హస్తాలతో ఆవిష్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కుల మత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 98 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత సాయమ్మొల్ల నర్సింగ్ రాజ్, పంభాల దుర్గప్రసాద్, ఎస్సీ ఎస్టీ విజలెన్స్ కమిటీ మెంబెర్స్ ఇమ్మయ్య,స్వర్ణలత,ఎర్ధనూర్ మల్లేశమ్, నాయకులు కృష్ణ,నాగేష్. వెంకటేష్.ప్రవీణ్, కృష్ణ, వీరేషం, వీరన్న చారి, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్



మెట్రో న్యూస్ హత్నూర సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసాని అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపురం క్యాంప్ కార్యాలయంలో బాధ్యత కుటుంబ సభ్యులకు చెక్కుల అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో భరోసానిస్తాయని ఆమె స్పష్టం చేశారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా సంగారెడ్డి జిల్లా సికింద్లపూర్ గ్రామానికి చెందిన బాధ్యత కుటుంబ సభ్యులకు లక్ష అరవై వేల ఐదు వందలు రూపాయల చెక్కులను ఆమె అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి బాధ్యత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాయని వీరేందర్, గోపాల్ రెడ్డి, వీర ప్రతాప్, వెంకటేష్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం మిన్పూర్ గ్రామ కమిటీ ఎన్నిక

మెట్రో న్యూస్ పుల్కల్:నాయి బ్రాహ్మణ సేవా సంఘం పుల్కల్ మండలం అధ్యక్షులు హరీష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మొగులయ్య, ఉప అధ్యక్షులు మనయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి లింగంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారాం, జిల్లా కోశాధికారి సత్తయ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, కోశాధికారి రాజు, ఉప కోశాధికారి అంజయ్య, సలహాదారులు శేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వివిధ మండల నాయకులు పాల్గొన్నారు.



## సురక్షత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

### -ఎస్సై పోచయ్య



మెట్రోన్యూస్,రేగోడు:- ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని శిరస్త్రాణమే ప్రమాద రక్షణ అని రేగోడు ఎస్సై పోచయ్య తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పోచారం చౌరస్తలో వాహనదారులకు హెల్మెట్ ధరించాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెంట్ ధరించి వాహనం నడుపుతున్న వాహనదారులకు శాలువాలతో సత్కరించారు. ఎస్ ఐ పోచయ్య మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహన శోధకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాలతో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ లేని వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా తక్షణమే శిరస్త్రాణం ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనానికి సంబంధించిన అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. చదువుకునే వయస్సులో విద్యార్థులు వాహ నాలను నడపవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.

## అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల వినతి

మెట్రో న్యూస్ రాయికోడ్:సంగారెడ్డి జిల్లా,రాయికోడ్ మండలం పిప్పడ్ పల్లి గ్రామంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో టీచరుగా విధులను నిర్వహిస్తున్న సోని స్థానికంగా ఉండకపోగా, సమయపాలన పాటించకుండా ఉదయం పదకొండు గంటలకు విధులకు హాజరయ్యి,మధ్యాహ్నం మూడు గంటలకే వెళ్లిపోతుండ దం,అలాగే పిల్లలకు కూడా పౌష్టికాహారం సరిగ్గా పెట్టకుండా వెంట తీసుకెళ్తున్నారని పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్థులకు తెలిసి అంగన్వాడీ టీచర్‌సోనినీ నిలదీయగా భూతు మాటలు తిడుతూ ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి,నేను ఏది చేసినా మా సూపర్వైజర్ చూసుకుంటుందని నిర్లక్ష్యంగా చెప్తూ ఏ విషయం అడిగిన పొంతన లేని సమాధానాలు చెప్తుందని ఆరోపిస్తూ అంగన్వాడీ టీచర్ పై చర్యలు తీసుకోవాలని,లేని యెడల ఆందోళన తీవ్రతరం చేస్తామని మంగళవారం సిపిఎం మండల కన్వీనర్ దశరథ్ ఆధ్వర్యంలోతల్లిదండ్రులు,గ్రామస్థులు మండల ప్రజాపరిషత్ కార్యాలయ ముందు నిరసన వ్యక్తం చేసి,సూపరింటెండెంట్ నర్సింహరెడ్డికి వినతిపత్రం అందించారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోము

### -రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

### -సజ్జాపూర్ ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

మెట్రో సంగారెడ్డి బ్యూరో:ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల బ్యాగరి రాములు ఇంటి కూల్చివేత ఘటనపై గత నెలలో బాధిత కుటుంబాన్ని కలిసి సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ బాధితుడు బ్యాగరి రాములుకు రూ.25 వేలు పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకయ్యమాట్లాడుతూ... బాధితుడికి పరిహారం అందజేయడానికే తాను వచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బాధితులకు అండగా నిలవకుండా దాడి చేసిన వారి వైపు నిలవడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను సహించబోమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### -టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

### -సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కార్యకర్తలు, నాయకులుకు జగ్గారెడ్డి దిశా నిర్దేశం



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మల్కాపూర్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో నాయకలు, కార్యకర్తలుతో ఆయన ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ జెండా పట్టుకొని పార్టీ కోసం పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యతగా టిట్ ఇవ్వడం జరుగుతుందని, కొత్తగా వచ్చి కండువా వేసుకున్న వారికి టిట్ ఇచ్చే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో లేని పదేళ్లలో కూడా పార్టీ కోసం చాలా మంది నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పని చేశారని వారికే మొదటి ప్రయారిటీ ఉంటుందన్నారు. వార్డుల వారీగా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా ముందుగానే ప్రకటించుకున్న అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. అలా కాకుండా ఇబ్బందులు పెట్టే విధంగా ఎవరైనా పని చేస్తే వారిని పార్టీ నుంచి బయటికి పంపిస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు సంబంధించి ఎన్ని వాగ్దానాలు చేసినా గెలిచిన అనంతరం అన్ని వార్డుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి ఆ పనులన్నీ తానే స్వయంగా చేయిస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. పోటీలో నిలబడే అభ్యర్థులు బాగా పనిచేయాలని సూచించారు. ఇకపోతే ఎన్నికల్లో తనను ప్రచారానికి ఎవరు కూడా పిలవద్దని, అవసరం ఉంటే తన సతీమణి నిర్మల ప్రచారానికి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. టిట్ల విషయంలో గాంధీ భవన్ కు వెళ్లి అక్కడ ఉన్న నాయకులను ఇబ్బంది పెట్టే పని ఎవరు చేయొద్దని సూచించారు.

సదాశివపేట మున్సిపాలిటీకి సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఆంజనేయులు, వాసిం భాయ్ ఇన్చార్జిలుగా ఉంటారని, సంగారెడ్డి మున్సిపాలిటీకి తోపాజి అనంత్ కిషన్, చిద్రుప్ప రఘు, జార్జ్, బొంగుల రవి ఇన్చార్జులుగా ఉంటారని ప్రకటన చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్ గా నిలిచే అభ్యర్థులను జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూన సంతోష్, వైస్ చైర్మన్ గా షఫీలు ఉంటారని స్పష్టం చేశారు. ఒకవేళ ఇక్కడ ఎస్సి రిజర్వ్ అయితే చైర్మన్ అభ్యర్థిగా మహేష్ లాల్ ఉంటారని తెలిపారు.

అలాగే సదాశివపేట చైర్మన్, వైస్ చైర్మన్ ల తర్వాత ప్రకటిస్తానని జగ్గారెడ్డి అన్నారు. ఒకవేళ కేటగిరి వస్తే మాత్రం చిరు అభ్యర్థిగా ఉంటారని ప్రకటించారు.



10 మెట్రో ఈవినింగ్స్

ఆంధ్రప్రదేశ్ బుధవారం
జనవరి 07 2026

ఆంధ్ర వార్తలు

# ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి: సీఎం చంద్రబాబు

సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో ఎస్ఐపీబీ సమావేశం

గత ప్రభుత్వంలో పోయిన బ్రాండ్ ఇమేజ్ ఇప్పుడు తిరిగి వచ్చిందన్న చంద్రబాబు

టాటా, అదానీ, రిలయెన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడి

రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించిందని వివరణ

2026లోనూ ఇదే ఉత్సాహంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం



‘స్పీస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది. ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు వేగంగా సుపరిపాలన ఫలాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు, ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. 2025లో సాధించిన విజయాల స్ఫూర్తితో 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సమష్టి కృషితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతిన్న ‘బ్రాండ్ ఏపీ’ని తిరిగి నిలబెట్టగలిగామని చంద్రబాబు అన్నారు. ‘2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పనిచేశారు. మన టీమ్‌వర్క్ ఫలితంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివచ్చాయి. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి’ అని ఆయన వివరించారు. ఈ క్రమంలో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. ‘విద్యుత్ ఛార్జీలను 13 పైసలు తగ్గించాం. ప్రజలపై రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని మోపకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.3.70కి తగ్గించడమే లక్ష్యం. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే రాష్ట్రానికి డేటా సెంటర్లు వస్తున్నాయి’ అని చంద్రబాబు పేర్కొన్నారు.

దావోస్ పర్యటన ద్వారా ఏపీ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేయగలిగామని, విదేశీ కంపెనీలను ఆకర్షించడంలో విజయం సాధించామని తెలిపారు. గూగుల్ సెంటర్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేశారంటూ అభినందించారు. కాగా, ఈ 14వ ఎస్ఐపీబీ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో పలు కీలక పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, టీజీ భరత్... సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని షర్మిల విమర్శ

రెండేళ్లుగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఫైర్

ఇది జాబ్ క్యాలెండర్ కాదు, జోక్ క్యాలెండర్ అంటూ ఎద్దేవా

రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వ్యాఖ్య

తక్షణమే ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన ‘దగా క్యాలెండర్’, హామీని అపహాస్యం చేసిన ‘జోక్ క్యాలెండర్’ అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు. ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, ‘గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది’ అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. ‘ఇదిగో, అదిగో’ అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ పార్టీ యువత పక్షన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

## పరకామణి కేసులో కీలక పరిణామం.. పోలీసులపై క్రిమినల్ చర్యలకు హైకోర్టు ఆదేశం

పరకామణి కేసులో పోలీసులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశం

దర్యాప్తును ముందుకు తీస్కుళ్లాలని సీఐడీ, ఏసీబీకి హైకోర్టు సూచన

నిందితులతో పోలీసులు చేతులు కలిపారని సీఐడీ నివేదికలో వెల్లడి

తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం

ఏపీలో తీవ్ర చర్చనీయాంశమైన పరకామణి కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుతో సంబంధం ఉన్న పోలీసు అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసు దర్యాప్తును వేగంగా ముందుకు తీస్కుళ్లాలని సీఐడీ, ఏసీబీ సంస్థలను ఆదేశించింది. ఇవాళఅబశ్రీశ్రీ ఈ కేసుపై విచారణ సందర్భంగా నిందితులతో కొందరు పోలీసులు చేతులు కలిపినట్లు సీఐడీ సమర్పించిన నివేదికలో స్పష్టంగా ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ చర్యలు కూడా అవసరమని అభిప్రాయపడింది. చోరీ ఘటన మినహా, దర్యాప్తులో తేలిన ఇతర అంశాలపై సీఐడీ, ఏసీబీ విచారణ కొనసాగించవచ్చని న్యాయస్థానం వెసులుబాటు కల్పించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి సీఐ జగన్ మోహన్ రెడ్డి, టూటౌన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మ రెడ్డిలను ఇప్పటికే వీఆర్‌కు పంపిన విషయం తెలిసిందే. తాజా ఆదేశాలతో వీరిపై సీఐడీ క్రిమినల్ కేసు నమోదు చేసే అవకాశం ఉంది. మరోవైపు పత్రాలు తారుమారు చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వన్‌టౌన్ సీఐ విజయ్‌కుమార్‌పై కూడా కేసు నమోదవుతుందా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ ఏర్పాట్లపై సూచనలు ఇవ్వాలని కూడా కోర్టు ఇదే విచారణలో సూచించింది.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య: జేసీ ప్రభాకర్ రెడ్డి

సుబ్బరాయసాగర్ ప్రాజెక్టుకు నీరు ఎప్పుడో రావాల్సిందన్న జేసీ

వైసీపీ పాలకులు గేట్లు కనీసం గ్రీజు కూడా పూయలేదని మండిపాటు



అనంతపురం జిల్లాలో సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి నీటి విడుదలలో ఆలస్యం జరిగిందని, అది గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. అనంతపురంలోని లక్ష్మినగర్‌లో తన ఇంట్లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి ఎప్పుడో నీరు రావాల్సింది, కానీ వైసీపీ పాలకులు గేట్లకు కనీసం గ్రీజు పూసిన పాపాన పోలేదు. గేట్ల సమస్య వల్లే నీటి పంపిణీలో ఇంత ఆలస్యమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్యాం గేట్ల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలోని డ్యాం గేట్ల మరమ్మతు బాధ్యతలను జలవనరుల నిపుణులు కన్నయ్యనాయుడు లాంటి వారికి అప్పగించాలి. టెండర్ల ద్వారా చేస్తే నిధులు దుర్వినియోగమయ్యే అవకాశం ఉంది’ అని జేసీ చెప్పారు. ‘ఎంపీఆర్ సౌత్ కెనాల్‌కు రూ.89 లక్షలు ఖర్చు చేసి మరమ్మతులు చేశాం. ఇప్పుడు ఎంపీఆర్ నుంచి సౌత్ కెనాల్‌కి సజావుగా నీరు వెళుతోంది. కాలువలో 280 క్యూసెక్కుల ప్రవాహం ఉంటేనే పుట్లూరు చెరువుకు నీరు చేరుతుంది. కానీ, ఎగువ ప్రాంత రైతులు అనవసరంగా గేట్లు ఎత్తి నీరు వాడుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడాం, మళ్లీ చర్చించి సమస్య పరిష్కరిస్తాం’ అని తెలిపారు. ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై కూడా జేసీ ఫైర్ అయ్యారు. హెచ్ఎల్‌సీ నీటిపై తుంపెర డీప్‌కట్ వద్ద జరిగిన ఘటన గురించి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని చెప్పారు. తుంపెర డీప్‌కట్ వద్ద కాలువకు అడ్డం వేసింది ధర్మవరం ప్రాంత రైతులేనని, కలెక్టర్ అడ్డు తీయించారని తెలిపారు. నీరంతా చిత్రావతి నదిలోకి వెళ్లిపోయిందని చెప్పారు.

నీ చిన్నాన్న, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడికి వెళ్లారు? అని జేసీ ప్రశ్నించారు. ‘వచ్చి రాజకీయాలు చేయండి. మూడేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వస్తే చూస్తాం, చేస్తాం అని చెప్పడం కాదు. అధికారం ఉన్నా, లేకపోయినా ఒకేలా ఉండాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు మేం రాజకీయం చేశాం. మీలా మూడేళ్ల తర్వాత చేస్తాం అనలేదు. పదేళ్లుగా గన్‌మెన్ లేకుండా తిరుగుతున్నాం.

## రాయలసీమకు అన్యాయం జరుగుతుంటే ఏం చేస్తున్నావు..?: పవన్ ను నిలదీసిన రోజా

రాయలసీమ-నీళ్లు అంశంపై రోజా స్పందన

రాయలసీమకు వెన్నుపోటు పొడిచారంటూ చంద్రబాబుపై విమర్శలు

ఓటుకు నోటు కేసులో మీ తోడుదొంగ ఈ విషయం చెబుతున్నాడని ఫైర్



కూటమి పాలనలో రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతోందని వైసీపీ నేత, ఏపీ మాజీ మంత్రి రోజా ఆరోపించారు. మంగళవారం ఉదయం నెల్లూరు జిల్లా జైలులో పిన్నెల్లి సోదరులను రోజా పరామర్శించారు. అనంతరం, ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మొన్న అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం చూశాం... రాయలసీమ ద్రోహులు ఎవరో ఆయన మాటలతోనే స్పష్టమైందని రోజా అన్నారు. సీఎం చంద్రబాబు రాయలసీమను మోసం చేస్తున్నాడని ఓటుకు నోటు కేసులో ఆయన పార్టనరే చెబుతున్నాడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రోజు రాష్ట్ర విభజనకు సంతకం చేసి నాశనం చేశావు... ఇవాళ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆపివేయించి అన్యాయం చేస్తున్నావు అని రోజా మండిపడ్డారు. హైదరాబాద్ లోని మీ ఆస్తులు కాపాడుకోవడానికి రాయలసీమను ఎలా తాకట్టు పెడతారని విమర్శించారు. రాయలసీమ అంటే ప్రాణమని చెప్పే పవన్ కల్యాణ్, రాయలసీమకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని రోజా నిలదీశారు. ‘ఇందుకేనా నువ్వు పార్టీ పెట్టింది.. ఇందుకేనా కూటమిలో చేరింది.. ఇందుకేనా చంద్రబాబును గెలిపించింది’ అంటూ పవన్ కల్యాణ్ పై రోజా తీవ్రంగా మండిపడ్డారు.

# గత ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టుల నిర్లక్ష్యం.. గణాంకాలతో నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం

రాయలసీమ ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ విడుదల

గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆరోపణ

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో రూ.1000 కోట్లు వృథ అయ్యాయని వెల్లడి

తుంగభద్ర గేటును 5 రోజుల్లో బాగుచేసి 40 టీఎంసీల నీటిని కాపాడామని వెల్లడి

గోదావరి జలాలను సీమకు తరలించి సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని స్పష్టీకరణ



రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల చరిత్ర, ప్రస్తుత పరిస్థితి, ఎదుర్కొన్న సవాళ్లు, గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్లక్ష్యం వంటి అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఒక సమగ్ర పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను విడుదల చేసింది. కృష్ణా జలాలను రాయలసీమకు తరలించి కరవును పారదోలాలనే లక్ష్యంతో ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే సీమ సాగునీటి ప్రాజెక్టులకు పునాదులు పడ్డాయని ప్రభుత్వం పేర్కొంది. తెలుగుగంగ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులను ఆనాడు రూపకల్పన చేశారని గుర్తుచేసింది. ప్రస్తుత నీటి నిల్వలపై గణాంకాలుఈ ఏడాది జనవరి 5 నాటికి రాయలసీమలోని 17 ప్రధాన జలాశయాల మొత్తం సామర్థ్యం 335.03 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 288.32 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇది 86 శాతమని ప్రభుత్వం తెలిపింది. మధ్యతరహా, చిన్న నీటిపారుదల చెరువులతో కలిపి రీజియన్‌లోని మొత్తం నిల్వ సామర్థ్యం 464.65 టీఎంసీలు కాగా, 366.09 టీఎంసీల (79%) నీరు అందుబాటులో ఉందని వివరించింది. హంద్రీ-నీవా: ఈ ప్రాజెక్టులో 3,850 క్యూసెక్కుల సామర్థ్యంతో పంప్ హౌస్‌లు నిర్మించినా, 2019 నుంచి 2024 మధ్య కాలంలో పనులు పూర్తి చేయకపోవడంతో నిరుపయోగంగా మారాయని ప్రభుత్వం ఆరోపించింది. ఆ ఐదేళ్లలో ప్రాజెక్టుపై ఎలాంటి నిధులు ఖర్చు చేయలేదని, పైగా విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయని పేర్కొంది. ప్రస్తుత ప్రభుత్వం మొదటి, రెండవ దశ పనులను పూర్తి చేసి 735 కిలోమీటర్ల దూరంలోని పరమసముద్రం చెరువుకు, మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా 493 కిలోమీటర్ల వరకు కృష్ణా జలాలను అందించామని తెలిపింది. 2019-24 మధ్య కేవలం రూ.514 కోట్లు ఖర్చు చేస్తే, 2024-26 మధ్య రూ.3,145 కోట్లు ఖర్చు చేసినట్లు గణాంకాలను వెల్లడించింది. నిర్వహణ లోపాలు: గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్వహణను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని ప్రభుత్వం ఆరోపించింది. పింఛ ప్రాజెక్టును పట్టించుకోకపోవడం వల్ల నిర్మాణం దెబ్బతిన్నదని, అన్నమయ్య ప్రాజెక్టు నిర్వహణ లోపాల వల్ల పలు గ్రామాలు ముంపునకు గురై 39 మంది మరణించారని పేర్కొంది. అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్ట దెబ్బతినడంతో 2021 సెప్టెంబర్ నుంచి ఆయకట్టుకు నీటి సరఫరా నిలిచిపోయిందని తెలిపింది. గాలేరు-నగరి వ్యవస్థకు కీలకమైన గోరకల్లు రిజర్వాయర్ భద్రతకు ఐదేళ్లలో ఎలాంటి నిధులు ఇవ్వలేదని, ఆవుకు ప్రాజెక్టులోనూ నిర్వహణ లోపాల వల్ల నష్టం వాటిల్లిందని ఆరోపించింది. తుంగభద్ర, ఇతర ప్రాజెక్టుల మరమ్మతులు: 2024లో తుంగభద్ర డ్యామ్ 19వ క్రస్ట్ గేటు కూలిపోగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో కేవలం ఐదు రోజుల్లోనే కొత్త స్టాప్-లాగ్ గేట్లు ఏర్పాటు చేసి సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడినట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం రూ.54.42 కోట్లతో కొత్త క్రస్ట్ గేట్ల నిర్మాణం జరుగుతోందని వివరించింది. అదేవిధంగా, శ్రీశైలం ప్రాజెక్టుకు రూ.203 కోట్లు, గోరకల్లుకు రూ.55.50 కోట్లు, ఆవుకుకు రూ.4.5 కోట్లు, అలగనూరుకు రూ.36 కోట్లు మరమ్మతుల కోసం కేటాయించినట్లు పేర్కొంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్: పర్యావరణ అనుమతులు లేకుండానే రూ.3,825 కోట్ల అంచనాతో 2020లో ఈ స్కీమ్‌ను ప్రారంభించారని ప్రభుత్వం వివరించింది. దీనిపై జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) స్టేటస్ కో విధించి, తర్వాత ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేసిందని, రూ.2.65 కోట్ల జరిమానా కూడా వేసిందని గుర్తుచేసింది. సివిల్ పనులు, యంత్రాలు, వడ్డీల రూపంలో సుమారు రూ.990 కోట్లు ఖర్చు చేసి ప్రజాధనాన్ని వృథ చేశారని, మరో రూ.750 కోట్ల అప్పులు మిగిల్చారని ఆరోపించింది. ఇతర ప్రాజెక్టులు: జీఎన్ఎస్ఎస్-హెచ్ఎన్ఎస్ఎస్ లింక్ పనులను భూసేకరణ, అటవీ అనుమతులు లేకుండానే కాంట్రాక్టర్లకు అప్పగించి రూ.1,067 కోట్లు చెల్లించారని పేర్కొంది. ముదివేడు, నేతిగుంటపల్లి, ఆవులపల్లి రిజర్వాయర్లను కూడా అనుమతులు లేకుండా ప్రారంభించడం వల్ల ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా విధించిందని, రైతులకు ఇవ్వాల్సిన రూ.191 కోట్ల పరిహారం చెల్లించకుండా రూ.688 కోట్ల ప్రభుత్వ నిధులను వృథ చేశారని ప్రభుత్వం తన ప్రజెంటేషన్‌లో తీవ్ర ఆరోపణలు చేసింది.

## వైసీపీ నేతలది నీతిమాలిన రాజకీయం: వసంత కృష్ణప్రసాద్

భోగాపురం విమానాశ్రయంపై వైసీపీ దిక్కుమాలిన రాజకీయం చేస్తోందన్న కృష్ణప్రసాద్

ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు



భోగాపురం అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ పై కూటమి ప్రభుత్వం - వైసీపీ మధ్య క్రెడిట్ పంచాయితీ తారాస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం మొదటి వాలిడేషన్ ఫ్లైట్ సక్సెస్‌ఫుల్‌గా ల్యాండ్ అయిన తర్వాత ఈ రచ్చ మరింత ముదిరింది. ఈ నేపథ్యంలో మైలవరం టీడీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వైసీపీపై ఘాటుగా విరుచుకుపడ్డారు. “భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైసీపీ నీతిమాలిన రాజకీయాలు చేస్తోంది. ఎవరికో పుట్టిన బిడ్డను తన బిడ్డ అని చెప్పుకునే స్థాయికి వైసీపీ నాయకులు దిగజారారు“ అంటూ ఎద్దేవా చేశారు. వైసీపీ నిర్మాణాత్మక ప్రతిపక్షంగా సూచనలు ఇస్తే స్వీకరిస్తామని, కానీ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. మెడికల్ కాలేజీల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కూటమి కృషి చేస్తుంటే, వైసీపీ కోటి సంతకాల పేరుతో కుట్రలు పన్నుతోందని విమర్శించారు. అనవసర రాజకీయాలు మాని ప్రజల మేలు కోసం పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో కొంత అయినా ప్రజలు ఆదరిస్తారని, ఆ విషయం వైసీపీ నేతలు గ్రహించాలని సూచించారు. కాగా, భోగాపురం ప్రాజెక్ట్ 2015లో చంద్రబాబు హయాంలో మొదలైంది. భూసేకరణ, టెండర్లు టీడీపీ హయాంలోనే పూర్తయ్యాయి.

# లంగ్ క్యాన్సర్ కేసులకు అదే కారణం..

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, విషపూరిత గాలి ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు పెద్ద కారణంగా మారుతోంది. నగరాల్లో ప్రజలు ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. ధూమపానం, అనారోగ్యకరమైన ఆహారం, చెడు జీవనశైలి కూడా మన ఊపిరితిత్తులపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. అటువంటి పరిస్థితిలో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచే ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం. ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అటువంటి సూపర్‌ఫుడ్‌ల గురించి తెలుసుకుందాం.. అల్లం ఒక శక్తివంతమైన ఔషధ మూలిక, ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. శ్లేష్మం సడలించడం ద్వారా శ్వాస ప్రక్రియను సులభతరం చేస్తుంది. అల్లంను టీ, కషాయాలుగా లేదా ఆహారంలో తీసుకోవచ్చు. రోజూ కొద్ది మొత్తంలో అల్లం తినడం వల్ల ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్లంను పచ్చిగా కూడా తినవచ్చు. పసుపులో లభించే కర్కుమిన్ అనే సమ్మేళనం సహజమైన శోథ నిరోధక కారకం. ఇది ఊపిరితిత్తుల లోపలి పొరను వాపు నుండి రక్షిస్తుంది. ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులలో ఉపశమనం కలిగిస్తుంది. పసుపును పాలు, కూరగాయలతో తీసుకోవచ్చు. పసుపును క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది ఔషధ గుణాలతో నిండి ఉంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం శక్తివంతమైన యాంటీబయాటిక్, యాంటీవైరల్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శ్వాసకోశాన్ని తెరవడంలో సహాయపడుతుంది, మంటను తగ్గిస్తుంది. క్రిములతో పోరాడుతుంది. వెల్లుల్లిని పచ్చిగా నమలడం లేదా తేలికగా వేయించి తినడం ఊపిరితిత్తులకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా జలుబు, దగ్గు, శ్వాస ఆడకపోవుటలో ఇది తక్షణ ప్రభావాన్ని చూపుతుంది. చాలా సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి ఊపిరితిత్తుల కణాలను రక్షిస్తుంది. ఈ పండ్లు శరీరంలో శ్లేష్మం ఏర్పడకుండా నిరోధిస్తాయి. శ్వాసకోశాన్ని శుభ్రంగా ఉంచుతాయి. ప్రతిరోజూ ఒకటి లేదా రెండు సిట్రస్ పండ్లను తినడం వల్ల మీ ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొగాకు ఊపిరి తీస్తోంది. ధూమపానంతో పెరుగుతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు... 90% లంగ్ క్యాన్సర్ కేసులకు అదే కారణం.. ఎంఎన్‌జేలో గత ఏడాది వెయ్యి మందికి చికిత్స.. బాధితుల్లో 80% పురుషులు.. 20% మంది స్త్రీలు ప్రపంచవ్యాప్తంగా ఏటా నమోదవుతున్న క్యాన్సర్ మరణాల్లో అత్యధికం ఏ క్యాన్సర్ వల్లనో తెలుసా?.. ఊపిరితిత్తుల క్యాన్సర్‌వల్లేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు చెబుతున్నాయి! అందుకే ఏటా ఆగస్టు 1వ తేదీని.. ఊపిరితిత్తుల క్యాన్సర్‌పై అవగాహన కలిగించే రోజుగా నిర్వహిస్తున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణం.. పొగాకు ఉత్పత్తులే. ధూమపానానికి, పొగాకు ఉత్పత్తులకు బానిసలవుతున్న యువత సంఖ్య భారీగా పెరుగుతుండడంతో ఏటా లంగ్ క్యాన్సర్ కేసుల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన ప్రముఖ ఆస్పత్రి ఎంఎన్‌జే క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో గత ఏడాది 16 వేల క్యాన్సర్ కేసులు నమోదు కాగా.. అందులో 1000కి పైగా కేసులు లంగ్ క్యాన్సర్‌వే. బాధితుల్లో చాలా మంది (దాదాపు 90% మంది) క్యాన్సర్ బాగా ముదిరి.. నాలుగో దశలో ఉన్నప్పుడు వస్తుండడం వల్ల వారిని కాపాడడం కష్టమవుతోంది. మిగతా 10 శాతం మంది కూడా క్యాన్సర్ మూడో దశలో ఉన్నప్పుడు వస్తున్నారని వైద్యులు చెబుతున్నారు.



ధూమపానం కారణంగా దాని బారిన పడినవారు దాదాపు 90% మంది దాకా ఉంటున్నారు. పొగతాగకపోయినా.. జన్యుపరమైన, పర్యావరణ కారణాలతో కొందరు ఆ మహమ్మారి బారిన పడుతున్నట్టు వైద్యులు తెలిపారు. నిత్యం వాహన కాలుష్యానికి గురవుతూ.. రసాయనిక పరిశ్రమల నుంచి వచ్చే పొగను పీల్చేవారిలో కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ముప్పుందని హెచ్చరించారు. లంగ్ క్యాన్సర్ బాధితుల్లో పురుషులు 80 శాతం మంది ఉంటుండగా.. మహిళలు 20 శాతం మంది ఉంటున్నారు. కాగా.. పొగతాగడం మానేసిన తర్వాత శరీరం మళ్లీ సాధారణ స్థితికి రావడానికి దాదాపు 20 సంవత్సరాలు పడుతుందని డాక్టర్ తెలిపారు. ఒక వ్యక్తి ధూమపానానికి బానిసైతే.. ఆ వ్యసనం ఆ వ్యక్తికే కాక, చుట్టుపక్కలున్నవారికి కూడా ప్రమాదకరంగా పరిణమిస్తుంది. సిగరెట్/చుట్ట వంటివి తాగేవారి పక్కనే ఉన్నవారి ఊపిరితితుల్లోకి కూడా ఆ పొగ వెళ్లి (ప్యాసివ్ స్మోకింగ్) వారు కూడా లంగ్ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. సుదీర్ఘకాలం పాటు ఇలా సెకండ్‌హ్యాండ్/ప్యాసివ్ స్మోకింగ్‌కు గురయ్యేవారిలో 20% నుంచి 30% మంది లంగ్ క్యాన్సర్ బారిన పడుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించగలిగితే మరణాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కానీ.. చాలామంది బాధితులు క్యాన్సర్ లక్షణాలను పట్టించుకోకుండా ఆలస్యం చేసి ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఎడతెగని దగ్గు, ఎలాంటి ప్రయత్నం లేకుండా బరువు తగ్గిపోవడం, విపరీతమైన అలసట వంటి లక్షణాలు ఉన్నప్పుడు.. వైద్యులను సంప్రదించాలని.. కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ(సీటీ) స్కాన్, బయాప్సీ వంటివాటి ద్వారా ఊపిరి తిత్తుల క్యాన్సర్లను ముందే గుర్తించవచ్చని సూచిస్తున్నారు. స్మోకింగ్ మానేసిన 20 నిమిషాల నుంచే.. హృదయ స్పందన వేగం సాధారణ స్థితికి రావడం మొదలవుతుంది. బీపీ తగ్గుతుంది. రక్తప్రసరణ మెరుగవుతుంది. 8 గంటల్లో: రక్తంలో ఆక్సిజన్ సాధారణ స్థితికి చేరి.. కార్బన్‌మోనాక్సైడ్ స్థాయిలు తగ్గుతాయి. 48 గంటల్లో: వాసన, రుచి గ్రహించే సామర్థ్యం మెరుగవుతుంది. శరీరంలో అప్పటిదాకా పేరుకుపోయిన నికోటిన్ బయటకు వెళ్లిపోతుంది.

# ముఖంపై జిడ్డు వదలడం లేదా...?

వర్షాకాలం ఎండ వేడిమి నుంచి ఉపశమనం ఇస్తుంది. కానీ తేమ, చెమ్మ కారణంగా చర్మానికి ఎన్నో సమస్యలు వస్తాయి. చెమట, ధూళి, బ్యాక్టీరియా వల్ల చర్మ రంధ్రాలు మూసుకుపోతాయి. దానివల్ల మొటిమలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. ఈ సమస్యల నుంచి చర్మాన్ని ఎలా రక్షించుకోవాలి అనే విషయాలు నిపుణులు చెబుతున్నారు. ఆ జాగ్రత్తలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. వర్షాకాలంలో పాదాలు ఎక్కువగా తడుస్తుంటాయి. దీనివల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లు వస్తాయి. దీని నివారణకు యాంటీ ఫంగల్ సబ్బు ఉపయోగించడం ఒక మార్గం. అయితే, ఈ సబ్బు చర్మాన్ని పొడిగా మారుస్తుంది కాబట్టి మడతల వద్ద మాత్రమే వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. స్నానం తర్వాత పాదాలకు యాంటీ ఫంగల్ పౌడర్ వాడాలని నిపుణులు చెప్తున్నారు. వర్షాకాలంలో చర్మం అసాధారణంగా ఉంటుంది. అకస్మాత్తుగా జిడ్డుగా మారడం లేదా పొడిబారడం లాంటివి జరుగుతాయి. దీని నివారణకు కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. క్లెన్సింగ్, టోనింగ్ : రోజుకు రెండుసార్లు ముఖాన్ని శుభ్రం చేసుకుంటే మురికి, చెమట, బ్యాక్టీరియా లాంటివి తొలగిపోతాయి. చర్మం సహజ నూనెలను తొలగించని సోప్ రహిత క్లెన్సర్‌ను ఎంచుకోవాలి. రాత్రి పూట టోనింగ్ తప్పనిసరి. వర్షాకాలంలో గాలి, నీటి ద్వారా వచ్చే సూక్ష్మ క్రిములు పెరుగుతాయి. ఒక మంచి యాంటీ బ్యాక్టీరియల్ టోనర్ చర్మ ఇన్ఫెక్షన్లను అరికడుతుంది. మాయిశ్చరైజింగ్: వర్షాకాలంలో కూడా మాయిశ్చరైజింగ్ చాలా ముఖ్యం. నిరంతరం తడవడం, ఆరడం వల్ల చర్మం డీహైడ్రేషన్ గురవుతుంది. దీనివల్ల దురద వస్తుంది. తరచుగా తడిస్తే నీరు లేని మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. లేకపోతే నీరు ఆధారిత మాయిశ్చరైజర్ సరిపోతుంది. కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు కామన్‌గా మారాయి. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి కారణం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసే కొన్ని తప్పులు. ఈ సమస్య నుంచి మీరు ఎలా ఉపశమనం పొందవచ్చో తెలుసుకుందాం.. ఉదయం నిద్రలేవగానే కడుపు ఉబ్బరంగా, భారంగా అనిపిస్తుందా..? ఈ సమస్య మీకు మాత్రమే కాదు, చాలామందికి సర్వసాధారణంగా మారింది. ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. రాత్రిపూట భారీ భోజనం చేయడం వల్ల గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమంది ఈ సమస్యలకు మందులపై ఆధారపడతారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల సులభంగా ఉపశమనం పొందవచ్చు. మన జీర్ణవ్యవస్థలో కార్బోహైడ్రేట్లు, చక్కెర, ఫైబర్ వంటి పదార్థాలు పూర్తిగా జీర్ణం కానప్పుడు, అవి పెద్ద ప్రేగులోకి చేరుకుంటాయి. అక్కడ ఉన్న బ్యాక్టీరియా వాటిని విచ్ఛిన్నం చేసేటప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇతర ఆరోగ్య సమస్యలు రావొచ్చు. ఉదయం వేడినీరు: మీకు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వేడినీరు తాగండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, కడుపు తేలికపడటానికి సహాయపడుతుంది. కావాలంటే నిమ్మరసం కలిపి తాగితే శరీరం నుండి అదనపు సోడియం బయటకు వెళ్తుంది. రాత్రిపూట భారీ భోజనం గ్యాస్, ఉబ్బరానికి ప్రధాన కారణం. కాబట్టి రాత్రి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తినడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల ఉదయం కడుపు తేలికగా ఉంటుంది. హెర్బల్ టీ : పుదీనా, అల్లం, మెంతులతో చేసిన టీ తాగడం వల్ల గ్యాస్ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పదార్థాలు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయి. ఉదర మసాజ్: కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కోసం సున్నితంగా ఉదర మసాజ్ చేసుకోవచ్చు. చేతితో వృత్తాకార కదలికలో బొడ్డు చుట్టూ మసాజ్ చేయడం వల్ల గ్యాస్ బయటకు వెళ్లి కడుపు తేలికగా అనిపిస్తుంది. ఈ సహజ పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, గ్యాస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. సూర్యుడి నుంచి రక్షణ: వర్షాలు కురిసేటప్పుడు ఆకాశం మేఘావృతమై ఉన్నా సూర్యుని కిరణాలు చర్మానికి హాని కలిగిస్తాయి. కనీసం ఉన్న బ్రాడ్-స్పెక్ట్రమ్ సన్‌స్క్రీన్‌ను ఉపయోగించాలి. కొన్ని అదనపు చిట్కాలు: అధిక చెమట పట్టిన ప్రాంతాలలో చర్మాన్ని పొడిగా ఉంచుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోబయోటిక్స్ ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఫంగల్, బ్యాక్టీరియా వృద్ధిని నివారించడానికి టవల్స్, దుస్తులు క్రమం తప్పకుండా మార్చాలి.



# టీ20 వరల్డ్‌కప్‌పై సందిగ్ధం



భారత్‌‌బంగ్లాదేశ్ మధ్య నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు క్రికెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను విడుదల చేయడంతో మొదలైన వివాదం, తాజాగా టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల వరకు విస్తరించింది. తమ జట్టు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, భారత్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధంగా లేమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. కోల్‌కతా, ముంబైలో జరగాల్సిన తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీని బీసీబీ కోరినట్లు సమాచారం. అయితే, దీనికి ఐసీసీ సానుకూలంగా స్పందించలేదని క్రిక్‌బజ్ తన నివేదికలో పేర్కొంది. ఈ అంశంపై భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "బంగ్లాదేశ్‌లో ఇటీవల నెలకొన్న గందరగోళ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. అక్కడ మైనార్టీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాను. అయితే భారత్ ఎప్పుడూ అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించే దేశం. ఇక్కడ అందరికీ భద్రత ఉంటుంది. భారత్‌కు రావాలా వద్దా అనేది బంగ్లాదేశ్ నిర్ణయం. ఈ విషయంలో తుది నిర్ణయం ఐసీసీ తీసుకోవాలి" అని ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో భజ్జీ తెలిపారు. దీనికి అసలు కారణం ఐపీఎల్-2026 మినీ వేలంలో బంగ్లా ఆటగాడు ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను కేకేఆర్ రూ.9.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడమే. అయితే బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల వార్తల నేపథ్యంలో, బంగ్లా ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో కేకేఆర్ యాజమాన్యంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. పరిస్థితి ముదిరిపోవడంతో బీసీసీఐ రంగంలోకి దిగి, ముస్తాఫిజుర్‌ను విడుదల చేయాలని కేకేఆర్ ఫ్రాంచైజీకి సూచించినట్లు తెలుస్తోంది. దాంతో కేకేఆర్ అతడిని జట్టు నుంచి రిలీజ్ చేసింది. అప్పటి నుంచి ఈ అంశం రోజురోజుకూ మరింత ఉద్రిక్తతకు దారి తీస్తోంది. ఇదే సమయంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం తమ దేశంలో ఐపీఎల్ ప్రసారాలపై నిషేధం విధించడం వివాదానికి మరింత దారితీసింది. రాజకీయ పరిణామాలు, భద్రతా ఆందోళనల మధ్య క్రికెట్ కూడా చిక్కుల్లో పడటం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.

-నవీన్ కుమార్ చెన్నంశెట్టి

# భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీకి నోటీసులు



పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ (ఈసీ) పలువురు ప్రముఖులకు సమన్లు జారీ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, సినీ నటుడు దేవ్ తో పాటు భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీకి ఈసీ నోటీసులు పంపింది.ప్రముఖులకు ఃహియరింగ్ః సెగ ఘటల్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎంపీగా విజయం సాధించిన దేవ్ ప్రస్తుతం కోల్‌కతాలోని సౌత్ సిటీలో నివసిస్తున్నారు. దేవ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు మరో ముగ్గురికి కూడా ఈసీ నోటీసులు జారీ చేసింది. అటు టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీకి కూడా ఓటరు జాబితాలోని సాంకేతిక అంశాలపై వివరణ ఇవ్వాలని నోటీసులు అందాయి. యూపీలో జన్మించిన షమీ, చాలా కాలంగా కోల్‌కతాలో నివసిస్తూ జాదవ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదయ్యారు. అయితే ప్రస్తుతం రాజ్‌కోట్‌లో విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న కారణంగా షమీ సోమవారం నాటి హియరింగ్‌కు హాజరు కాలేకపోయారు. టోర్నీ ముగిసిన తర్వాత ఆయన ఈసీ ముందు హాజరయ్యే అవకాశం ఉంది. కేవలం వీరిద్దరికే కాకుండా గతంలో నటుడు అనిర్బన్ భట్టాచార్య, నటుల దంపతులు కౌశిక్ బెనర్జీ, లాబోని సర్కార్‌లకు కూడా ఇలాంటి సమన్లే అందాయి. సోమవారం విచారణకు హాజరైన లాబోని సర్కార్ మాట్లాడుతూ.. అధికారులు కేవలం కొన్ని పత్రాలపై సంతకాలు తీసుకున్నారని వెల్లడించారు. ప్రముఖులను, బీజేపీ ఉండే సెలబ్రిటీలను ఇలా చిన్న చిన్న కారణాలతో పిలిపించడంపై అధికార తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ఇది కేవలం వేధించే చర్యేనని స్థానిక టీఎంసీ నేతలు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలో జరిగిన విధంగా బీజేపీ ఉండే ప్రముఖులను ఇలా కార్యాలయాల చుట్టూ తిప్పడం అనవసరం అని కౌన్సిలర్ మౌసమి దాస్ విమర్శించారు. అయితే ఓటర్ల జాబితాలో పారదర్శకత కోసమే ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని ఎన్నికల కమిషన్ వర్గాలు చెబుతున్నాయి.

# ముంబయి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్



గాయం కారణంగా కొన్ని రోజులుగా ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టనున్నారు. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఇంటెన్సివ్ రిహాబ్ పూర్తిచేసిన అయ్యర్ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగనున్నారు. తన ముంబయి జట్టు కోసం అతన్ని చివరి రెండు లీగ్ మ్యాచ్‌లకు స్కిప్పర్‌గా నియమించారు, ఎందుకంటే రెగ్యులర్ స్కిప్పర్ శార్దూల్ ఠాకూర్ గాయం కారణంగా మొత్తం టోర్నీ నుంచి దూరమయ్యారు. ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు సాధించిన ముంబయి ఎలైట్ గ్రూప్ సిలో 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో 128 పరుగుల తేడాతో ఓటమితో జట్టు నెట్ రన్‌రేట్ తగ్గింది. జనవరి 6న హిమచల్‌ప్రదేశ్, 8న పంజాబ్‌తో మ్యాచ్‌లు ఉండగా, కనీసం ఒకటిలో గెలిస్తేనే ముంబయి నాకౌట్ దశకు అర్హత సాధిస్తుంది. ఈ మ్యాచ్‌లు అయ్యర్‌కు ఫిట్‌నెస్ క్లియరెన్స్ పొందడానికి కీలకంగా ఉంటాయి. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆడితేనే అతడి ఫిట్‌నెస్ నిరూపితమవుతుందని సెలక్టర్లు పేర్కొన్నారు. విజయ్ హజారే ట్రోఫీ తర్వాత, జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో మూడు వన్డే సిరీస్ కోసం అయ్యర్ వైస్ కెప్టెన్‌గా ఎంపిక అయ్యారు. ఫిట్‌నెస్ నిరూపణ తరువాతే కివీస్‌తో మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారని జట్టు అధికారులు స్పష్టంచేశారు.



# అడ్వాన్స్ బుకింగ్‌లతో రాజాసాబ్ జోరు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో కమర్షియల్ డైరెక్టర్ మారుతి చేసిన ది రాజాసాబ్ సంక్రాంతి కానుకగా ఈ నెల9న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. కాగా ఈ సినిమాకి విదేశాల్లో అడ్వాన్స్ బుకింగ్‌లు బలంగా ప్రారంభమయ్యాయి. ఉత్తర అమెరికాలో ఇప్పటివరకూ 17,500కు పైగా ఈ చిత్రం టికెట్లు అమ్ముడయాయి. అటు యూకే మార్కెట్‌లో కూడా ఇప్పటివరకు ప్రీ-సేల్స్‌లో 17,500కు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఈనెల 8, 2026న ప్రారంభమయ్యే ప్రీమియర్ షోలకు ముందు ఈ అడ్వాన్స్ బుకింగ్ లతో మొత్తానికి మంచి ఆరంభాన్ని సూచిస్తున్నాయి. కాగా మారుతి మూడు సంవత్సరాలు కష్టం ఈ సినిమా చేశారు. పైగా సినిమాలో ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ ఉండబోతుంది. అందుకే, ప్రభాస్ అభిమానులు ఈ సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ మరియు రిద్ధి కుమార్ కథనాయికలు. ఈ సినిమా హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతుంది. అన్నట్టు ఈ సినిమాలో సంజయ్ దత్ కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు.


నభానటేష్

# మళ్ళీ లైన్ లోకి ఎన్టీఆర్ డ్రాగన్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ చిత్రం మళ్ళీ లైన్ లోకి వచ్చింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ సీక్వెన్స్ ను హైదరాబాద్ శివార్లలోని ఓ స్టూడియోలో చిత్రీకరిస్తున్నట్టు తెలిసింది. ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ ఇందులో హీరోయిన్ గా నటిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మిస్తోంది. సినిమా సెట్స్ పై ఉండగా కొన్ని రకాల పుకార్లు షికారు చేయడంతో ప్రాజెక్ట్ కు మధ్యలో బ్రేక్ పడిందనే భావనకు ఇటు ప్రేక్షకులు, అటు ఎన్టీఆర్ అభిమానులు భావించారు. అయితే మొత్తానికి వాటన్నింటినీ షార్ట్ అవుట్ చేసుకుని చిత్ర బృందం షూటింగ్ స్టార్ట్ చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో జరుగుతున్న ఫైటింగ్ సీక్వెన్ ను పూర్తి కాగానే విదేశాలలో షూటింగ్ చేస్తారని తెలుస్తోంది. అందుకోసమే ఇటీవల సినిమాటోగ్రాఫర్ భువన గౌడ జోర్డాన్ వెళ్ళి అక్కడ కొన్ని లొకేషన్స్ ను ఫైనలేజ్ చేశారని వార్తలు వచ్చాయి. ఈ సినిమా రెండు భాగాలు వస్తుందనే వార్తలు వస్తున్నా... అధికారికంగా మాత్రం ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఏదేమైనా... ఈ యేడాదిలోనే డ్రాగన్‌గా ఎన్టీఆర్ తన అభిమానులను పలకరించనున్నాడు

# అమ్మవారి మహిమలతో...



సుబ్బు, ప్రియాంక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా దక్షణ కాళీ. హీరోయిన్ అర్చన అమ్మవారి పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రానికి కథను అందించి శ్రీనిధి క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు సత్యవాణి మీసాల. డివోషనల్ కథతో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు తోట కృష్ణ. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. దర్శకుడు తోట కృష్ణ మాట్లాడుతూ - అమ్మవారి మహిమలు తెలిపేలా దక్షణ కాళీ చిత్రాన్ని రూపొందించాం. మా సినిమా బాగుందని మేము చెప్పడం కాదు డిస్ట్రిబ్యూటర్స్ చెప్పాలి. అందుకే డిస్ట్రిబ్యూటర్స్ కు మా మూవీ షోస్ వేస్తున్నాం. వారి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రానికి మంచి కథను అందించి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సత్యవాణి గారు నిర్మించారు. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మా మూవీ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నిర్మాత సత్యవాణి మీసాల, హీరోయిన్ ప్రియాంక, నటుడు అఫ్సర్ ఆజాద్, హీరో సుబ్బు మాట్లాడారు.

# క్రేజీ కల్యాణం టైటిల్ లుక్



నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం . ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్ తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో క్రేజీ కల్యాణం సినిమా చిత్రీకరణ జరిపారు. త్వరలో ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ మేకర్స్ వెల్లడించనున్నారు. ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో, రాజు వెడ్స్ రాంబాయి చిత్రాలకు మ్యూజిక్ అందించిన సురేష్ బొబ్బిలి ‹క్రేజీ కల్యాణం› సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

# త్వరలో రిమ్‌జిమ్



1990ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా హేమ సుందర్ దర్శకత్వంలో, సచేతన్ రెడ్డి, డా. మానస, శ్రీనివాసరావు నిర్మాణంలో మూవీ రిమ్‌జిమ్ సినిమా రూపొందుతోంది. స్నేహం, ప్రేమ కథగా రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ సందర్భంగా దర్శకుడు హేమ సుందర్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని, త్వరలోనే విడుదల తేదీని ప్రకటించనున్నామని తెలిపారు. ప్రేక్షకులందరికీ నచ్చేలా సినిమాను తీర్చిదిద్దామని చెప్పారు. ఏవీ సినిమాస్ , సి విజువల్స్ బ్యానర్ల పై జి.సచేతన్ రెడ్డి, డాక్టర్ మానస, శ్రీనివాసరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం హేమ సుందర్. ఈ చిత్రంలో ఆస్కార్ అవార్డు విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ కీలక పాత్రలో నటించగా, ఆయన పాడిన రెండు పాటలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రధాన పాత్రలో అజయ్ వేద్, హీరోయిన్‌గా వ్రజన నటిస్తున్నారు. ఇతర ముఖ్య పాత్రల్లో బిత్తిరి సత్తి, రాజ్ తిరందాస్ కనిపించనున్నారు. సాంకేతిక విభాగంలో సంగీతం కొక్కిలగడ్డ ఇఫ్రాయిం, సినిమాటోగ్రఫీ వాసు పెండం, ఎడిటింగ్ పెనుమత్స రోహిత్ నిర్వహిస్తున్నారు. రియలిస్టిక్ టోన్, భావోద్వేగాల మేళవింపుతో ప్రేక్షకుల ముందుకు త్వరలో రానుంది.

# వినోదభరితంగా 'నారీ నారీ నడుమ మురారి'

## నిర్మాత అనిల్ సుంకర



శర్వానంద్ హీరోగా త్వరలో రాబోతోన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం 'నారీ నారీ నడుమ మురారి'.

ఈ మూవీలో సంయుక్త, సాక్ష వైద్యలు హీరోయిన్లుగా నటించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన సంగతులివే..

**సంక్రాంతికి గట్టి పోటీ ఉంది కదా? ముందు నుంచే సంక్రాంతి సినిమాగానే రూపొందించారా?**

-సంక్రాంతికి సరిపడే మూవీగానే 'నారీ నారీ నడుమ మురారి'ని రూపొందించాం. ఇదొక పండుగ మూవీ. సినిమాలకు సంక్రాంతి సీజన్ అనేది వర్కౌట్ అవుతుంది. మేం అనుకున్నట్టుగానే సినిమా వచ్చింది. సంక్రాంతి సీజన్‌లో నాలుగైదు సినిమాలు అనేవి కామన్. సంక్రాంతి సీజన్‌లో రిలీజైన అన్ని చిత్రాలు హిట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి.

**'నారీ నారీ నడుమ మురారి' ఎలా ఉండబోతోంది?**

-ఆద్యంతం వినోదభరితంగా సాగే చిత్రమిది. థియేటర్లో కూర్చున్నంత సేపు ఆడియెన్స్‌ని నవ్విస్తాం. బాలయ్య గారితోనే మా టైటిల్‌ను ఓపెన్ చేయించాం. మేం పాటని పూర్తిగా వాడలేదు. కేవలం కొన్ని పదాలనే వాడుకున్నాం.

**రిలీజ్ గురించి, డిస్ట్రిబ్యూషన్ గురించి చెప్పండి?**

-మా మూవీని నైజాం, వైజాగ్‌లో దిల్ రాజు గారు రిలీజ్ చేస్తున్నారు. ఈస్ట్‌లో సొంతంగా చేస్తున్నాం. వెస్ట్, కృష్ణా, గుంటూరులో రాజా, సీడెడ్‌లో శోభన్ రిలీజ్ చేస్తున్నారు. సంక్రాంతి సీజన్‌లో మా సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. ఎన్ని థియేటర్లు అన్నది ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ నిర్మాత కూడా చెప్పలేరు.

**'సామజవరగమన' టైంలోనే డైరెక్టర్‌తో ఈ మూవీని కమిట్ అయ్యారా?**

-'సామజవరగమన' చేసే టైంలోనే రామ్ అబ్బరాజుతో కమిట్ అయ్యాం. రామ్ అబ్బరాజు నెక్స్ట్ మూవీ కోసం మైత్రి వద్దకు పంపించాను.

**ప్రస్తుతం మీరు ఎలాంటి చిత్రాల్ని నిర్మించాలని అనుకుంటున్నారు?**

-మేం ఎక్కువగా మహేష్ బాబు గారితో సినిమాలు చేశాం. నేను ప్రస్తుతం చిన్న, పెద్ద చిత్రాలు చేస్తున్నాం. సాయి ధరమ్ తేజ్ గారితోనూ ఓ ప్రాజెక్ట్ గురించి చర్చిస్తున్నాం. ప్రయోగాలు ఎందుకు.. ఎంటర్టైన్మెంట్ జానర్‌లోనే సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాను.

**సంక్రాంతి బరిలోకి చివరగా మీరే వస్తున్నారు కదా?**

-మేం సంక్రాంతికి వస్తాం అని రెండు నెలల క్రితమే ప్రకటించాం. కానీ చాలా మంది నమ్మలేదు. చాలా మంది ఫోన్స్ చేసి అడిగారు. కానీ మేం చెప్పినట్టుగానే సంక్రాంతికి వస్తున్నాం. ప్రమోషన్స్‌లో పోటీ అని కాదు.. మన కంటెంట్ బాగుంటే ఆడియెన్స్ ఆదరిస్తారు.

**సినిమాలో శర్వానంద్ కాకుండా శ్రీ విష్ణు పాత్ర ఎలా ఉండబోతోందో చెప్పండి?**

-సినిమాలో ఓ మంచి పాత్ర పడింది. ఆ కారెక్టర్‌కి మాకు అందుబాటులో ఉండే హీరో శ్రీ విష్ణు కాబట్టి ఆయన్ను అడిగాం. ఆ పాత్ర వచ్చినప్పుడు థియేటర్లో అందరూ ఎంజాయ్ చేస్తారు. ఆ కారెక్టర్ ఆద్యంతం నవ్విస్తుంది. వారి కాంబినేషన్ సీన్స్ చాలా ఫన్నీగా ఉంటాయి.

**భవిష్యత్తు ప్రాజెక్ట్‌ల గురించి చెప్పండి?**

-సాయి ధరమ్ తేజ్‌తో, తేజ సజ్జాతో సినిమాలు చేయబోతోన్నాను. అడివి శేష్‌తో 'గూఢచారి 2' రాబోతోంది. ఎక్కువగా వినోదాత్మక చిత్రాల్ని చేయాలని అనుకుంటున్నాను. ఈ క్రమంలోనే 'ఎయిర్ ఫోర్స్ బెజవాడ బ్యాచ్ఛ అనే ఓ కామెడీ ఎంటర్టైన్మెంట్‌ను చేస్తున్నాను.

-రాంబాబువర్మ లంకా

Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16** Phone: 99126 14007, 040-27421007

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి -06:ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన ఏర్పాట్లు




చేపట్టాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

# కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించండి.నాలుగు వేల రూపాయల బహుమతి గెలుచుకోండి. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు కొత్త పేరు, ట్యాగ్ లైన్, లోగో ఏర్పాటు

## వెలుగుమట్ల అర్బన్ పార్క్ పబ్లిక్ కాంపిటీషన్ గోడప్రతిని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి -06:వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు కొత్త పేరు, ట్యాగ్ లైన్ సూచించి, నాలుగు వేల రూపాయల బహుమతి గెలుచుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి వెలుగుమట్ల అర్బన్ పార్క్ పబ్లిక్ కాంపిటీషన్ గోడప్రతిని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త పేరు, ట్యాగ్ లైన్, అధికారిక లోగో తయారు చేయాలని అటవీ శాఖ నిర్ణయించిందని, ఇందులో భాగంగా పబ్లిక్ కాంపిటీషన్ చేపడుతున్నట్లు తెలిపారు.



జనవరి 10 నుంచి జనవరి 20 వరకు పబ్లిక్ కాంపిటీషన్ ఉంటుందని, ఆసక్తి గలవారు వెలుగుమట్ల అర్బన్ పార్కుకు కొత్త పేరు ట్యాగ్ లైన్ సూచించాలని, విజేతలకు 4 వేల రూపాయల బహుమతి లభిస్తుందని అన్నారు. అలాగే వెలుగుమట్ల అర్బన్ పార్కు కొత్త అధికారిక లోగో డిజైన్ చేసే వారికి కూడా 4 వేల రూపాయలు బహుమతి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, ఎఫ్డివో మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటన్ మంజాను మాత్రమే వినియోగించాలి. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

## పై గ్రీన్ పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



ఖమ్మంమెట్రో న్యూస్ జనవరి -06:సంక్రాంతి సందర్భంగా ఎగురవేసే పతంగులకు కాటన్ మంజా మాత్రమే వినియోగించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో తయారు చేసిన ఫ్లై గ్రీన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగుర వేసే సమయంలో కాటన్ మంజా మాత్రమే వినియోగించాలని, పక్షులు, వైల్డ్ లైఫ్, మనుషులకు ప్రమాదం కల్గించే షార్ప్ సింథటిక్ మంజాను బ్యాన్ చేయడం జరిగిందని, దానిని ఎట్టి పరిస్థితుల్లో వినియోగించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, ఎఫ్డిఓ మంజుల, తహసీల్దార్లు, ఫారెస్ట్, ఇరిగేషన్, రెవెన్యూ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారం కావాలి

## పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మెట్రో న్యూస్):పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్హెచ్ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, రైటర్లు, టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఇల్లందు ఇన్స్పెక్టర్ సురేష్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఫింగర్ ప్రింట్స్ సీఐ అశోక్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఖమ్మం పర్యటన.

ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి6:కేటీఆర్ గారి పర్యటన సందర్భంగా ఉదయం 10.30 గంటలకు రాపర్తి నగర్ బైపాస్ నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ కలదు.ఖమ్మం అన్ని డివిజన్ల నుండి మరియు రఘునాథపాలెం మండలం అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొనగలరు.

11.00 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయం నందు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు,ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం కేటీఆర్ గారిచే కలదు.కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయగలరని మనవి.ర్యాలీ ప్రారంభం అగు ప్రదేశం రాపర్తి నగర్ బైపాస్ రోడ్ ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి వయా బైపాస్ రోడ్,ఈూ ఆఫీస్ రోడ్,మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్,గట్టయ్య సెంటర్,జిల్లా పార్టీ కార్యాలయం వరకు నిర్వహించబడును.పార్టీ శ్రేణులు అందరు సకాలంలో హాజరు కాగలరని మనవి.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

## ఉ మాజీ ఎమ్మెల్యే సండ్ర

బుధవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ ఖమ్మంలో పర్యటన. ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి 6:గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గ్రామ సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం 07/01/2025 బుధవారం నాడు. ఉదయం10 గంటలకు ఖమ్మం తెలంగాణ భవన్లో నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు

## చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ.అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మంమెట్రో న్యూస్ జనవరి -06:చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) నోటిఫికేషన్ కు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు.వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను జిల్లా అటవీ అధికారి వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నోటిఫికేషన్ జారీలో వెట్ ల్యాండ్ పరిమితి, జోన్ ఔట్ ఏరియా స్పష్టంగా తెలిసేలా సర్వే డిపార్ట్మెంట్ సహకారంతో కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ గ్రామాలలో చిత్తడి నేలను పరిధిలో వచ్చే పట్టా భూముల సర్వే నెంబర్లు స్పష్టంగా తెలిసేలా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిత్తడి నేలలు నోటిఫికేషన్ ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూ యాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావ మార్పు చేయరాదని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్ధాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు. నీటి వనరుల ఎఫ్.టి.ఎల్. లో పట్టా భూములు ఏమైనా ఉంటే వరద లేని సమయాల్లో మాత్రమే వ్యవసాయం చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. జి.ఐ.ఎస్. కో ఆర్డినేట్స్ ఏర్పాటు చేసిన తర్వాత వెట్ లాండ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఎంపిడిఓ సమన్వయం చేసుకుంటూ గ్రామ సభ నిర్వహించి ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షంచేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ శాఖ సర్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ చిత్తడి నేలల్లో ఉన్న ఆక్రమణలను గుర్తించాలని అన్నారు.

# భూమి ఆరోగ్య పరిరక్షణకు పర్యావరణ సంరక్షణకు బయోచార్ వినియోగం కీలకం- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మెట్రో న్యూస్):భూమి ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ సంరక్షణకు బయోచార్ వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. చుంచుపల్లి మండలం గరిమెళ్ళపాడు నర్సరీ ఆవరణలో ఆధునిక పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులపై బయోచార్ వినియోగంపై మంగళవారం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ బయోచార్ నిపుణులు పరశురం కైలాస్ అఖరే ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగిందన్నారు. జిల్లాలో విస్తారంగా లభ్యమయ్యే పత్తి కట్టెలు, మొక్కజొన్న చొప్ప వంటి పంట వ్యర్థాలను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బయోచార్ తయారు చేసే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లుగా తెలిపారు. ప్రత్యేకంగా ఇనుముతో తయారుచేసిన పరికరంలో పంట అవశేషాలను నియంత్రిత ఉష్ణోగ్రత వద్ద కాల్చి నాణ్యమైన బయోచార్ ఉత్పత్తి చేసే విధానాన్ని నిపుణులు వివరించినట్లుగా పేర్కొన్నారు. అనంతరం తయారైన బయోచార్ను గోమూత్రం, ఆవు పేడ మిశ్రమంలో 15 రోజుల పాటు ఉంచి సక్రియం(యాక్టివేషన్) చేసి ఎరువుగా వినియోగించే విధానాన్ని వివరించారు. ఈ విధానం వల్ల నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి భూమి సారవంతత మెరుగుపడటంతో పాటు తేమ నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల విస్తీర్ణంలో పత్తి, మొక్కజొన్న వంటి ప్రధాన పంటలు సాగు అవుతున్నాయని తెలిపారు. పంట కోత అనంతరం రైతులు పత్తి కట్టెలు,



మొక్కజొన్న చొప్పను పొలాల్లోనే కాల్చడం వల్ల నేలలోని విలువైన సూక్ష్మజీవులు పూర్తిగా నాశనం అవుతున్నాయని దీంతో పాటు సేంద్రియ పదార్థం దగ్ధమై భూమి సారవంతత గణనీయంగా తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ వాతావరణ కాలుష్యానికి కారణమవుతూ మానవ ఆరోగ్యానికి పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందన్నారు. ఇకపై ఏ రైతు పత్తి కట్టెను పొలాల్లో కాల్చకుండా బయోచార్ తయారీకి ఉపయోగించాలన్నారు.

బయోచార్లో ఉన్న సూక్ష్మ రంధ్రాల కారణంగా పంటలకు నీరు పెట్టిన సమయంలో యూరియా తదితర పోషక ఎరువులు వృథ కాకుండా అందులోనే నిల్వ ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ పోషకాలు నెమ్మదిగా పంటలకు అందడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. బయోచార్ను నేల తల్లికి అర్పించినట్లయితే, నేల తల్లి మనకు మెరుగైన ఫలితాలను అందిస్తుందని కలెక్టర్ భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే ఈ విధానాన్ని రైతులు విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.అదేవిధంగా బయోచార్ వినియోగం వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా డ్రైనేజీలు, పౌల్ట్రీ షెడ్లు, పశువుల శాలలు, చెత్త నిల్వ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో కూడా విస్తృతంగా ఉపయోగించవచ్చని తెలిపారు. దీని వల్ల దుర్వాసనలు తగ్గి గాలి పరిశుభ్రమవడంతో పాటు జీవన వాతావరణం మెరుగుపడుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యానికి కూడా బయోచార్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా బయోచార్ను పెద్ద ఎత్తున తయారు చేసి వినియోగించేందుకు రైతులు, స్వయం సహాయక సంఘాలు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు, పంచాయతీ సమన్వయంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ విధంగా బయోచార్ వినియోగాన్ని ప్రోత్సహిస్తే రైతుల ఆదాయం పెరగడంతో పాటు జిల్లాలో సుస్థిరమైన, పర్యావరణహిత వ్యవసాయ విధానాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గ్రామ సర్పంచ్ వాడే రాములు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు వేముల కామేశ్వరరావు, శ్రీదేవి, ఎన్సిసి ఇంచార్జ్ ధర్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్, రాంబాబు, బూర్గంపాడు, టేకులపల్లి, చంద్రుగొండ, పాల్వంచ, దుమ్ముగూడెం, జూలూరుపాడు, గుండాల మండలాల ఎంపీడీవోలు అధ్యాపకులు రాజ్ కుమార్, సూపర్డెంట్ విజయ్ ప్రసాద్, వార్డు మెంబర్లు, విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి6:కల్లుగీత కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను మంచి కంటి భవన్లో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోడపట్ల సుదర్శన్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా కార్యక్రమాలు ప్రతిబింబించే విధంగా చేసిన కార్యక్రమాల తో పాటు ఉద్యమ స్ఫూర్తిని పెంపొందించే విధంగా క్యాలెండర్ ను రూపకల్పన చేసి తీయడం జరుగుతుందని అన్నారు కల్లు గీత కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి



అమలు చేయలేదని వాటి అమలు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం కరుణాకర్ వృత్తి సంఘాల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ ఎర్ర శ్రీ వాసరావు గారు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాడపట్ల నాగేశ్వరరావు సంఘం జిల్లా నాయకులు పామర్తి వాస్ బత్తిని ఉపేందర్ రాంబాబు జక్కా కృష్ణారావు కే నాగేశ్వరరావు ఏ వెంకటేశ్వర్లు వృత్తి సంఘాల జిల్లా నాయకులు జే వెంకన్న బాబు దేవాలయ వీరబాబు పడగల నాగేశ్వరరావు సంఘం నాయకులు సునీల్ కోటయ్య నరసింహారావు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తాళిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా యొక్క ఉర్సు మహోత్సవం.



ఖమ్మం మెట్రో న్యూస్ జనవరి 6: తాళిం మస్తాన్ మౌలా ముష్కిల్ కుషా దర్గా యొక్క గంధము మరియు ఉర్సు మహోత్సవ కార్యక్రమం జనవరి 4వ తారీఖు నా గంధము మరియు 5 వ తారీకు ఉరుసు పండగ కార్యక్రమము భారీ ఎత్తున జరిగినాయి హవేలీ రెస్టారెంట్ పక్కన దర్గా ప్రాంగణంలో ఈ యొక్క ఉత్సవాలు జరిగినాయి మరియు దీంట్లో భాగంగా ముజావర్ ఎస్కే అక్బర్ మరియు వారి కుటుంబ సభ్యులు ఈ యొక్క పండగ ప్రతి సంవత్సరం ఊరేగింపుతో భాజా భజంత్రీలతో గుర్రపు సవారితో మరియు 2000 మందికి 20 సంవత్సరాలు నుండి ఈ యొక్క కార్యక్రమం జరుగుతా ఉంది భక్తులు కూడా తమకు తోచిన సహాయం ముజావర్ కి అందిస్తూ ఉన్నారు మరియు ముజావర్ కూడా మిగతా ఖర్చులు భరిస్తూఈ యొక్క కార్యక్రమం భారీ ఎత్తున చేయటం జరుగుతుంది భక్తులు ఇక్కడికి చేరుకొని తమ యొక్క మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది మరియు ప్రతి శుక్రవారం కూడా ఇక్కడికి కందుర్లు చేసుకోవడానికి చుట్టుపక్క జిల్లాల నుంచి కూడా జనం రావటం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ముజావర్ తరఫున పేరుపేరునా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వడ్డేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**





హనుమకొండ జిల్లా బ్యూరో చీఫ్ మెట్రో ఈవినింగ్ న్యూస్ జనవరి (6) హనుమకొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష పై పట్టు సాధించే విధంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ఇంగ్లీష్ ఎన్రిచ్మెంట్ ప్రోగ్రాం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆంగ్ల, తెలుగు, హిందీ భాష లో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు.విద్యార్థులు ఆంగ్ల భాషలో ఆశించిన స్థాయిలో ప్రావీణ్యం చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆంగ్ల భాష బోధనను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని, విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులతో ఇంగ్లీషులోనే మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, వంటగదిని కలెక్టర్ పరిశీలించారు. భోజన పదార్థాలను తనిఖీ చేశారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు గౌడ్, ఎంఈఓ నెహ్రూ, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఎస్ఐఆర్ సన్నాహకాలు పక్కాగా చేయాలి.

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్, (జనవరి 6), మెట్రో ఈవినింగ్స్:జిల్లాలో తుది ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి లోపాలు లేకుండా స్పష్టంగా, పారదర్శకంగా చర్యలు చేపట్టాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సమగ్రంగా అమలయ్యేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా బీఎల్ఓలతో మ్యాపింగ్‌ను ఖచ్చితంగా పూర్తి చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఓటరి పేరు జాబితాలో ఉండేలా వివరాల పరిశీలన జరపాలని సూచించారు.ఓటరు జాబితా రూపకల్పనలో తప్పిదాలకు తావులేకుండా చూడాలని, ఎలాంటి ఒత్తిడులు, ప్రలోభాలకు లొంగకుండా పూర్తి నిష్పాక్షకత పాటించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బోగస్ ఓటర్లు జాబితాలో చేరకుండా క్షత్రస్థాయిలో పరిశీలన కఠినంగా చేపట్టాలని ఆదేశించారు. కొత్తగా విలీనం అయిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో్ . అనిల్ కుమార్, డిపిఓ హరి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, సిపిఓ శ్రీనివాస్‌తో పాటు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కఠిన చర్యలు.

**జిల్లా ఎస్పీ శబరీష్**




మహబూబాబాద్, (జనవరి06), మెట్రో ఈవినింగ్స్: జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలను అరికట్టేందుకు పోలీసు శాఖ, బ్యాంకుల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బ్యాంకు మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైబర్ నేరాలు, ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింక్స్, క్యూఆర్ కోడ్ మోసాలు, ఆన్‌లైన్ మరియు ఇన్‌స్టంట్ లోన్ల పేరిట జరుగుతున్న మోసాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా సున్నితమైన లావాదేవీలపై నిఘా పెంచాలని ఆదేశించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే ఖాతాలను తాత్కాలికంగా ఫ్రీజ్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఎటిఎంల భద్రతపై కూడా దృష్టి సారించారని, ఎటిఎం కేంద్రాల్లో సరిపడా లైటింగ్, పనిచేసే సీసీటీవీ మెరాలు, డోర్ లాకింగ్ సిస్టమ్స్, ఫైళ్ల భద్రత వంటి అంశాలను నిరంతరం పరిశీలించాలని, బ్యాంకుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు, సిబ్బందికి భద్రతా విధానాలపై (ఎస్ఓపీఎస్) స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు.కస్టమర్లు తమ ఏటిఎం పిన్, ఓటీపీ, సివివి, ఖాతా వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దన్నారు. దీనిపై బ్యాంకులు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా ఎఎవతీఎతీఱవవ.స్త్రశీఱ.ఱఅ ద్వారా ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆర్థిక భద్రత కోసం పోలీస్ శాఖ, బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తాయని, ఇలాంటి సమీక్ష సమావేశాలు నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంధ్రతి మోహన్, టౌన్ డిఎస్పీ తిరుపతిరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ నరేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవికుమార్‌తో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మెరుగైన ఫలితాల దిశగా కృషి చేయాలి.

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్, (జనవరి 6), మెట్రో ఈవినింగ్స్: పది పరీక్షలకు సుమారు 60 రోజుల సమయం ఉందని, ఈ సమయాన్ని సమర్థమంతంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించుకుంటే గొప్ప ఫలితాలను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా విద్యా శాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో కలిసి విద్యా శాఖకు సంబంధించి పలు అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాంప్లెక్స్ హెచ్ఎంల పరిధిలో ఉన్న పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షలు నిర్వహించాలని, పదిలో నిదానంగా ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి వృద్ధి కొరకు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులచే అన్ని సబ్జెక్టులను చదివించి, సాధన చేయించాలని, అలాగే విద్యార్థుల చేతి రాతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తద్వారా మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చని వివరించారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రగతిని పరిశీలించాలని, ఫిబ్రవరిలో జరగబోయే ఎఫ్ఎల్ఎస్ పరీక్షలో మూడవ తరగతి విద్యార్థులు మంచి సామర్థ్యాలను చూపాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులను సన్నద్ధం చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచేందుకు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అదే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో వారి పురోగతి గురించి చర్చించాలని తెలిపారు.విద్యార్థుల వ్యక్తిగత, మానసిక స్థితిగతులను నిత్యం పరిశీలిస్తూ, వారి తల్లిదండ్రులతో తెలుసుకోవాలని, వారికి వేకప్ ఫోన్ కాల్స్ చేయాలని, ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఇంగ్లీషు సబ్జెక్టుపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇంగ్లీషు భాష నైపుణ్యతపై మెలకువలు నేర్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీజీ మందుల శ్రీరాములు, సైన్స్ అధికారి అప్పారావు, ప్లానింగ్ కో–ఆర్డినేటర్ పూర్ణచందర్, ఏఎస్పీ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలి.




మహబూబాబాద్/ నెల్లికుదురు, (జనవరి 06) మెట్రో ఈవినింగ్స్: పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలని ఎంపీవో పద్మ, గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్ లు అన్నారు. మంగళవారం నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో బాల్యవివాహాలు మరియు బాలకార్మికుల సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాల నిర్మూలన, బాలకార్మికుల నివారణపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ ఉ షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీవో పద్మ, గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ చిత్తారి సోమన్న సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు కాపాడడంలో సమాజం, తల్లిదండ్రులు, గ్రామస్థుల పాత్ర కీలకమని,బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని, చిన్నారులను పనిలో పెట్టుకోవడం వల్ల వారి చదువు, ఆరోగ్యం దెబ్బతింటుందని స్పష్టం చేశారు. పిల్లల హక్కులకు ఎక్కడైనా భంగం కలిగితే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. చట్టాలపై అవగాహన పెంచుతూ, గ్రామ స్థాయిలో పర్యవేక్షణ బృందాలు చురుకుగా పనిచేస్తేనే మార్పు సాధ్యమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటకు అభివృద్ధికి 59కోట్ల నిధులు మంజూరు చేయించినఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**-ఎమ్మెల్యే దొంతి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేసిన**

**-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



మెట్రో న్యూస్ నర్సంపేట మంగళవారం జనవరి 6 నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి రూపాయలు 59కోట్ల నిధులను మంజూరు చేయించిన సందర్భంగా నేడు నర్సంపేట వరంగల్ రోడ్డు కూడలి వద్ద శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య పాలాభిషేకాలు చేసిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, మాట్లాడుతూ..రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రివర్యులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నర్సంపేట అభివృద్ధి కొరకై 59 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయిస్తూ మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కి నర్సంపేట తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, అదే విధంగా మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మేం అభివృద్ధి చేసిన్నాము మేము నిధులు తీసుకొచ్చినామని చెప్పుకుంటున్న విషయాన్ని నర్సంపేట పట్టణ ప్రజలు గమనిస్తున్నారు అని ఆలోచించాల్సిన అవసరం ఉందని ఎందుకంటే 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పుకునే మీరు 2018 నుండి మొన్న వరకు మీ పార్టీకి సంబంధించిన వాళ్లే నర్సంపేట మున్సిపాలిటీకి చైర్మన్ గా కొనసాగారు, మీరు కూడా ఐదేండ్లు ఎమ్మెల్యేగా కొనసాగారు మీ ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉందన్నా విషయం మరిచిపోవద్దని 40 కోట్ల నిధులు తెచ్చామని చెప్పి దొంగ జీవోలను తెచ్చి నర్సంపేట ప్రజలను మోసం చేసిన దుర్మార్గ వ్యక్తులు మీరు అని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మీ చేతగానితనంతో మీరు తెచ్చిన నిధులు అంటున్నారని, పదేండ్లలో మీరు చేస్తున్న అభివృద్ధికి ఎవరు అడ్డుపడింది అని మేము అడ్డుపడ్డామా అని ప్రశ్నించారు మీ డ్రామాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని, చేసేది చెప్పే, చెప్పేదే చేసే నాయకుడు మా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అని వారు మాట్లాడుతు అన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోదసాంబయ్య, గంధం నరేందర్, మేరుగు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశికృష్ణ, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి బైరి మురళి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ అయూబ్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, చీ౦ఖ× జిల్లా అధ్యక్షులు బయ్యారపు అఖిల్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి నూనె పద్మ, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడేపు రమ, గద్ద జ్యోతి, కొంకిస అరుణ, బాణాల ప్రసన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, నాంపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, నాడెం నాగేశ్వర్లు, 17వ వార్డు అధ్యక్షులు అప్పాల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కీసర వెంకటేశ్వర్లు, నాగెల్లి సారంగం, చింతల కార్తీక్ రెడ్డి, వేల్పుల కృష్ణ, గద్ద వెంకటేశ్వర్లు, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, మహమ్మద్ సల్మాన్, కాట అఖిల్, సాంబరాజు సుమంత్, తదితరులు పాల్గొన్నారు..

## మెరుగైన వైద్యం అందించాలి.

**ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ .**



జనగామ బ్యూరో (జనవరి 06), మెట్రో ఈవినింగ్స్: వివిధ రకాల రోగాలతో ఇబ్బంది పడుతూ వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించి, వారి మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వైద్య అధికారులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ల్యాబ్‌లను, సీటీ స్కానింగ్ గదిని, ప్రత్యేక వైకల్య గుర్తింపు, కార్డు (యు డి ఐ డి) కేంద్రం, ప్రత్యేక సామర్థ్యాల మూల్యాంకన కేంద్రం, డయాలసిస్ యూనిట్ , జనరల్ వార్డును సందర్శించారు. ఆసుపత్రిలో పై అంతస్తులో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనుల కలెక్టర్ పరిశీలించారు.రోగులతో మాట్లాడుతూ ఆరోగ్య స్థితిని పరిశీలించి, వారికి అందిస్తున్న వైద్య సేవలను తెలుసుకున్నారు. అందిస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల నుండి వైద్యం పొందుతున్నారు, క్రమం తప్పకుండా సమయానికి భోజనం పెడుతున్నారా, భోజనం రుచికరంగా ఉన్నదా లేదా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు చేశార అని ఆరా తీసారు.ఆసుపత్రిలో సమయానికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నారని,రక్త పరీక్షలు నిర్వహణతో పాటు , మాత్రలు అందిస్తున్నారని చికిత్స పొందుతున్న పేషెంట్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లు పూర్తిస్థాయి కోలుకునే వరకు నిరంతర పర్యవేక్షణ చేసి, సమగ్రమైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్య అధికారులకు కలెక్టర్ సూచించారు.అలాగే హాస్పటల్‌లో సరిపడ మందులు నిల్వ ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డియంఇ డా. వి. రాజలింగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. మల్లిఖార్జున రావు. ఆర్‌యంఓ డా.లక్ష్మీనారాయణ, ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మెట్రో న్యూస్, మంచిర్యాల్:జనవరి 06, 2026:మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (అబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు రూ.25 వేల జరిమాన, ఆరు నెలల జైలు శిక్ష

### , ఆరు నెలల జైలు శిక్ష

### అసిస్టెంట్ మోటార్ వెహిల్ ఇన్స్పెక్టర్ రియాజ్



కోరుట్ల, జనవరి 06 (మెట్రో న్యూస్) : మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు రూ.25 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడు తుందని అసిస్టెంట్ మోటార్ వెహిల్ ఇన్స్పెక్టర్ రియాజ్ అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హైస్కూల్లో జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రియాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమించి మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు రూ.25,000 జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలన్నారు. విద్యార్థులతో రోడ్డు భద్రత సదస్సులో ప్రతిజ్ఞ చేయించారు. సాయి జీనియస్ హైస్కూల్ కరస్పాండెంట్ చౌకి రమేష్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించకూడదని, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమశీలో ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రియాజ్, అనిల్‌లను ఘనంగా సత్కరించారు.

## ఎల్ ఎఫ్ ఎస్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం



కోరుట్ల, జనవరి 06 (మెట్రో న్యూస్) : కోరుట్ల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు 18 సంవత్సరాల లోపు పిల్లలు బైక్ డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు. ఒకవేళ మైనరులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే, తల్లి దండ్రులకు జరిమానా తో పాటు జైలు శిక్ష విధించ బడుతుందని విద్యార్థులకు వివరించారు. అనంతరం స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనం నడిపే సమయంలో హెల్మెట్ కచ్చితంగా ధరించి వాహనం నడపాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మరియు ప్రతి విద్యార్థి మీయొక్క పుట్టినరోజు సందర్భంగా మీయొక్క కిడ్డీ బ్యాంకు నుండి మీ తండ్రి కి హెల్మెట్ బహుమతిగా కొని ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మెట్రో న్యూస్, మంచిర్యాల్:జనవరి 06, 2026:మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు, పొరపాట్లు ఉన్నట్లయితే మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా అందించినట్లయితే సవరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలోని మున్సిపాలిటీ లు, మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 149 వార్డులకు గాను, 2 లక్షల 94 వేల 641 మంది ఓటర్లు ఉన్నారని, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకారం మంచిర్యాల మున్సిపల్



కార్పొరేషన్ ఆధ్వర్యంలో 264, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 30, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 68, చెన్నూరు మున్సిపాలిటీలో 36, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల విషయంలో అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో నిర్ధారణ చేసిన హద్దుల ప్రకారమే ముసాయిదా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, మార్పులు ఏమైనా ఉన్నట్లయితే సరి చేయడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాలకు తమ పార్టీల నుండి బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేయాలని, తమ పరిధిలో డబల్ ఓట్ల సంబంధిత సమాచారం ఈ ఆర్ ఓ లకి ఇవ్వాలని, డబల్ ఓట్లు ఉన్నట్లయితే ఎ.డి.ఎస్. (అబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితా ద్వారా ద్వారా ఓటు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన ప్రచురించబడిన ఓటరు జాబితా ప్రకారమే ముసాయిదా జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై అందిన దరఖాస్తులను, అభ్యంతరాలను పరిశీలించి ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పని చేసి స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### జిల్లా రవాణా అధికారి గోపినాథ్




మెట్రో న్యూస్, మంచిర్యాల్:జనవరి 6, 2026.రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రవాణా అధికారి గోపీనాథ్ తెలిపారు. మంగళవారం ఉత్సవాలలో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ఎం వి ఐ లు సిహెచ్. రంజిత్ కుమార్, ఏ. కిషోర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నియంత్రిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై నడిచేటప్పుడు, బస్సులలో, ఆటోలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. రహదారి భద్రత మాస ఉత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల బస్సుల ధ్రువపత్రాలు, స్థితిగతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డోన్ డామినిక్, ప్రిన్సిపాల్ జోసెఫ్, సంబంధిత అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలించిన దేవాదాయ శాఖ సహాయ కమిషనర్



శంకరపట్నం, మెట్రో న్యూస్మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం దేవాదాయ,ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ సుప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు జాతర ఏర్పాట్లను భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేయాలని అన్నారు. సమ్మక్కఉసారలమ్మ గద్దెల ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలను ఆమె పరిశీలించి భక్తులకు తగిన వసతులు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం సమ్మక్కఉసారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజేంద్రప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్, ఈవో మారుతి రావు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గుర్రం స్వామి తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భక్త ఆంజనేయ దేవాలయానికి శ్రీ సూర్య చక్రం సమర్పించుకున్న భక్తులు



మెట్రో న్యూస్, క్యాతన్ పల్లి: జనవరి 06. క్యాతన పల్లి ఎక్స్ రోడ్, తిమ్మాపూర్ వద్ద గల శ్రీ భక్త దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ భక్తులు శ్రీ సూర్య చక్రం సమర్పించడం మంగళవారం సమర్పించారు. రామకృష్ణాపూర్ వాస్తవ్యులు, హనుమాన్ భక్తులు గోవిందుల రమేష్, గణేష్ ఎలక్ట్రానిక్స్ బి జోన్ వాస్తవ్యులు సాయిని వెంకట నరసింహా స్వామి ఇద్దరూ కలిసి ఎంతో శ్రమించి ఈ సూర్య చక్రం రూపకల్పన చేశారు.శ్రీ ఆంజనేయ స్వామి వారి మీద ఉన్న భక్తి శ్రద్ధలతో ఈ సూర్య చక్రం తయారు చేసి స్వామి వారికి ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నదని వారు తెలిపారు.వారితో పాటు ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం పురుషోత్తమ చార్యులు పాల్గొన్నారు.

### "చైనా మాంజా" ను అమ్మితే కఠిన చర్యలు ఎస్సై భూమేష్



మెట్రో న్యూస్, రామకృష్ణాపూర్: జనవరి 06. రామకృష్ణాపూర్ లోని పలు దుకాణాలను రామకృష్ణాపూర్ ఎస్సై భూమేష్ తనిఖీ మంగళవారం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ బి-జోన్ సెంటర్, రాజీవ్ చౌక్ లో గల దుకాణ యజమానులతో మాట్లాడుతూ.... "చైనా మాంజా దారంను" ప్రభుత్వం నిషేధించినదని, గతంలో పతంగులు (గాలిపటాలు ) ఎగిరేసే సమయంలో "చైనా మాంజా దారం" వాడటం వలన చాలామంది ప్రజలు, వాహనదారులు గాయాలపాలైనారని కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారనీ రాబోవు సంక్రాంతి పండగ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణశీలోనీ దుకాణ యజమానులు ఎట్టి పరిస్థితుల్లో "చైనా మాంజా దారం" అమ్మవద్దని హెచ్చరించారు.అదేవిధంగా పట్టణంలోనీ యువకులు, పిల్లలు పతంగులు (గాలిపటాలు ) ఎగిరేసే సమయంలో ఎవరు కూడా "చైనా మాంజా దారం" వాడకూడదని, పండగను ప్రశాంతంగా సుఖసంతోషాల మధ్యలో భద్రంగా జరుపుకువాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణశీ లోని పలు దుకాణ యజమానులు, యువకులు, హెడ్ కానిస్టేబుల్ జంగు, ఓంకార్ పాల్గొన్నారు.

### పంచాయతీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

### విధి నిర్వహణలో అకస్మాత్తుగా మరణించిన పంచాయతీ కార్మికురాలు రేసు చంద్రకళ కుటుంబానికి ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి

### రేసు చంద్రకళ గారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబానికి న్యాయం చేయాలి

### సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి , కోడం రమణలు డిమాండ్



మెట్రో న్యూస్, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికురాలు రేసు చంద్రకళ సోమవారం రోజున ఉదయం పని చేస్తుండగానే ఆకస్మాత్తుగా మరణించడం జరిగింది. సిఐటియు తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి అంత్యక్రియలలో పాల్గొని వారి మృతదేహం పై సిఐటియు జెండా కప్పి నివాళులర్పించారు అనంతరం విధి నిర్వహణలో మరణించిన రేసు చంద్రకళ గారి కుటుంబానికి ప్రభుత్వం నుండి 20 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని అదేవిధంగా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించి న్యాయం చేయాలని ఎంపీడీవో గారికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూర శ్రీనివాస్, రేసు రాజయ్య, లోకిని శ్రీనివాస్, వర్కోలు మల్లయ్య , అక్కల అంజయ్య, పిట్ల రాజు, రోడ్డ సతీష్, పెంటం దేవయ్య, ఆనందం తదితరులు పాల్గొన్నారు